
4th ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 11 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 10/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## రైతులు ఆత్మహత్య చేసుకొనే
# పరిస్థితి ఉండొద్దు..!

- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలి
- ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి..అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది
- హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలి..
- రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు..ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది
- పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం : సీఎం చంద్రబాబు

**అమరావతి:** ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర విజన్–2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ ఆక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు.


రసవత్తరంగా
నల్లగొండ -ఖమ్మం -వరంగల్
## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!

2



## రామరాజ్య స్థాపన.. రాజ్యాంగబద్ధంగా..
# జరగాలి..!!

### హింసకు తావు లేదు: చిన్నజీయర్ స్వామి



- రామరాజ్యం పేరుతో దేశంపై పడింది ఓ రాక్షసమూక
- నిత్యం దేవుడి సేవలో తరించే..పూజారులపై దాడులకు దిగుతోంది
- తాము చెప్పినట్టు వినకపోతే..దేనికైనా తెగిస్తామని హెచ్చరికలు చేస్తోంది
- తాజాగా చిలుకూరు ఆలయ పూజారి రంగరాజన్‌పై దాడికి దిగింది
- అర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడిని రాజకీయ పార్టీలు,
- హిందూ సంస్థలు తీవ్రంగా ఖండిస్తున్నాయి

2లో



చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ దాడిపై త్రిదండి చిన్నజీయర్ స్వామి తీవ్రంగా ఆక్షేపించారు. రంగరాజన్‌పై జరిగిన దాడి యోగ్య మైన కాదన్నారు. ప్రస్తుతం సమాజంలో దేవాలయాల అర్చకుల పరిస్థితి బాగా లేదన్న ఆయన, వారి ఆర్థిక పరిస్థితి విద్యా అవకాశాలు లేకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయన్నారు. రంగరాజన్‌పై జరిగిన దాడి విషయం నాకు తెలిసిందని, హింస ద్వారా రామరాజ్యం స్థాపన అనేది అసాధ్యమన్నారు. సమాజంలో హింసకు తావు లేదన్న ఆయన, తీవ్రవాదంతోను ఉగ్రవాదంతోను సాధించేది ఏమీ లేదన్నారు. కేవలం తాత్కాలిక లాభాలు చేకూరావచ్చు, కానీ అది శాశ్వతం కాదన్నారు. రామరాజ్య స్థాపన రాజ్యాంగబద్ధంగా జరగాలని చిన్నజీయర్ స్వామి ఆకాంక్షించారు. అది ఏ ఒక్కరితో సాధ్యం కాదు. సమాజంలోని ప్రజలందరూ అనుకుంటేనే రామ రాజ్య స్థాపన జరుగుతుందన్నారు. మరోవైపు ఈ దాడిని దేవాలయ, అర్చక వ్యవస్థపై జరిగిన దాడిగా

రామరాజ్యం పేరుతో దేశంపై పడింది ఓ రాక్షసమూక. నిత్యం దేవుడి సేవలో తరించే..పూజారులపై దాడులకు దిగుతోంది. తాము చెప్పినట్టు వినకపోతే..దేనికైనా తెగిస్తామని హెచ్చరికలు చేస్తోంది. తాజాగా చిలుకూరు ఆలయ పూజారి రంగరాజన్‌పై దాడికి దిగింది. అర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడిని రాజకీయ పార్టీలు, హిందూ సంస్థలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

# ఇదేం వింత వాదన?

### చట్టాలు, రూల్స్ మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా..

ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉంది
భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా?
జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం
కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి

- అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు..
- ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది
- సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు...
- వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి
- వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి
- అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు : ఏపీ స్పీకర్

2లో

అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు.



**ఢిల్లీ:** అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో


దేవదాయ ధర్మదాయ శాఖ - ఆంధ్రప్రదేశ్
# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం
పెనుగంచిప్రోలు, ఎన్.టి.ఆర్. జిల్లా.
## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవము - పెద్దతిరునాళ్ళ ఆహ్వానము
ది. 11-2-2025 నుండి ది. 15-2-2025 వరకు
ది. 11-2-2025 మంగళవారం ఉదయం గం. 6-08 ని॥నుండి దీక్షా స్వాముల తిరుముడి సమర్పణ




## మహాకళ్యాణ మహోత్సవము
॥ కళ్యాణ సుముహూర్తము ॥
స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ మాఘ శుద్ధ చతుర్దశి మరియు పౌర్ణమి ది. 11-2-2025 మంగళవారం రాత్రి గం. 9-32 ని.లకు
ఆశ్లేష నక్షత్రయుక్త కన్యాలగ్న పుష్కరాంశమునందు

జలబిందెలు : ది. 12-2-2025 బుధవారం - మ॥ గం. 2-31 ని॥లకు
దీవెనబండారు : ది. 14-2-2025 శుక్రవారం - రాత్రి గం. 12-06 ని॥లకు
ఉదయ పొంగళ్ళు - అంకసేవ : ది. 13-2-2025 గురువారం - ఉ॥ గం. 11-11 ని॥లకు
పూర్ణాహుతి : ది. 15-2-2025 శనివారం - ఉ॥ గం. 11-03 ని॥లకు

కావున భక్తులు ఈ కార్యక్రమములనందు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరుచున్నాము

జంగాల శ్రీనివాసరావు, చైర్మన్
మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

బిహెచ్. వి.ఎస్.ఎన్. కిషోర్‌కుమార్
డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక



# రామరాజ్య స్థాపన రాజ్యాంగబద్ధంగా జరగాలి..!!

**(మొదటిపేజి తరువాయి)** గుర్తించాలన్న వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్..ఘటనకు పాల్పడ్డ విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే, చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిని అనపర్తికి చెందిన వీరరాఘవరెడ్డిగా గుర్తించారు పోలీసులు. ఫిబ్రవరి 7వ తేదీన తన అనుచరులతో కలిసి చిలుకూరులోని రంగరాజన్ నివాసానికి వెళ్లాడు. వీరరాఘవరెడ్డి. తెలుగు రాష్ట్రాల్లో రామరాజ్య స్థాపనకు సైన్యాన్ని తయారు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. చిలుకూరు ఆలయానికి వచ్చే భక్తులను తన సైన్యంలో చేర్పించాలని డిమాండ్ చేశారు. వీరరాఘవరెడ్డి ప్రతిపాదనకు ఒప్పుకోని అర్చకుడు రంగరాజన్.. తానెందుకు అలా చేస్తానని ప్రశ్నించారు. అలాంటి చర్యలు సమాజానికి ప్రమాదకరమని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో తాను చెప్పినట్టు వినాలంటూ రంగరాజన్‌పై దాడి చేశాడు. వీరరాఘవ రెడ్డి. రంగరాజన్‌పై దాడి తర్వాత బెదిరిస్తూ వీడియో రికార్డ్ చేశాడు. దాడి ఘటనపై మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు..రంగరాజన్. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 7వ తేదీన సుమారు 20 మంది చిలుకూరు బాలాజీ ఆలయంలోని తన ఇంటికి వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు రంగరాజన్. వీర రాఘవరెడ్డితోపాటు ముగ్గురు, నలుగురు తనపై దాడి చేస్తుంటే, కొందరు ఆ దాడిని వీడియో చిత్రీకరించారని వివరించారు. తమ మాట వినకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ఫలితం భయానకంగా ఉంటుందని హెచ్చరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన సైన్యం కోసం మనుషులను రిక్రూట్ చేయాలని, తనకు మద్దతు ఇవ్వాలని బెదిరించినట్లు పూజారి పోలీసుల దృష్టికి తెచ్చారు. పైగా తాను మాట్లాడడానికి ప్రయత్నించినప్పుడల్లా, తనను కొట్టారని, తాను మాట్లాడకూడదని, వినాల్సిందే అని అరిచారన్నారు. ఇలాంటి వ్యక్తులు రామ సేన పేరుతో నక్సల్స్‌లాగా సమాంతర సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిస్తే, అది చాలా ప్రమాదకరంగా ఉంటుందని పూజారి రంగరాజన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేశారు. రామరాజ్యం పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేసిన రాఘవరెడ్డి.. తన టీమ్‌తో కలిసి తెలుగు రాష్ట్రాల్లోని పలు ఆలయాల్లో తిరుగుతున్నాడు. తన సైన్యంలో చేరేవారికి జీతం ఇస్తానంటూ ప్రచారం చేస్తోంది. ఇప్పటికే విజయవాడ, కోటప్పకొండ ఆలయాలకు రాఘవరెడ్డి టీమ్ వెళ్లినట్టు తెలుస్తోంది. ఇదే క్రమంలో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశాడు వీరరాఘవ రెడ్డి. రామరాజ్యం పేరుతో వెబ్‌సైట్‌ను కూడా నడుపుతున్న రాఘవరెడ్డి.. న్యాయవ్యవస్థను, న్యాయమూర్తులను దూషిస్తూ పలు వీడియోలను కూడా పోస్ట్ చేసినట్టు పోలీసులు గుర్తించారు.

## ఇదేం వింత వాదన?

**(మొదటిపేజి తరువాయి)** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. "జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు. "అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైకాపా ఎమ్మెల్యేలను కోరుతున్నా. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు" అని స్పష్టం చేశారు.

### అర్చకుడు రంగరాజన్‌పై దాడి వెనుక కారణాలేంటో

## నిగ్గుతేల్చండి

**(మొదటిపేజి తరువాయి)** దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యా. ఇది దురదృష్టకరమైన ఘటన. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దీన్ని ఒక వ్యక్తిపై



చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలి. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు.. పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమంటూ వెళ్లిన ఒక మూక ఆయనపై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలేంటో పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి" అన్నారు. "సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ గారు నాకు అందించారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. ఆయనపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి" అని పేర్కొన్నారు.

## వైభవంగా అంతర్వేది... లక్ష్మీనరసింహస్వామి రథయాత్ర

పోలీసులు దారి పొడవునా భారీ బందోబస్తుకు ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీలక్ష్మీనరసింహస్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా రథోత్సవం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ మొగల్తూరు రాజా కలిదిండి కుమార రామగోపాల రాజా బహదూర్ తొలిపూజ చేసి ఈ రథోత్సవాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయం నుంచి స్వామి-అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై ఉంచి.. ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. గోవింద, నరసింహ నామస్మరణలతో రథాన్ని భక్తులు లాగారు.

## మామ లైంగిక వేదింపులు.. భర్త వరకట్న వేధింపులు..

**7 నెలల గర్భవతి రోడ్డుపై బైటాయింపు..**

**పెద్దలు చూసిన సంబంధం చేసుకుంటే.. తన బతుకు బాగుంటుందని నమ్మింది తను.. వారు చెప్పిన వ్యక్తినే పెళ్లి చేసుకుంది. కానీ ఆమె ఆశలు అడియాశలయ్యాయి. భర్త తాగి వచ్చి అదనపు కట్నం కోసం వేధింపులు షురూ చేశాడు. కొన్నాళ్లు పంటి బిగువన బాధను భరించిన ఆమె.. ఇక తన వల్ల కాదని పోలీసులను ఆశ్రయించింది.**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన రావుల మారుతి ప్రసాద్ అనే వ్యక్తికి ఖమ్మం జిల్లాకు చెందిన మౌనిక అనే యువతితో సుమారు నాలుగు సంవత్సరాల



క్రితం వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. గత నెల 12వ తారీఖున మౌనికను భర్త, మామ.. ఇద్దరు కలిసి మంథనిలో వారి ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మౌనిక పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసిన అనంతరం తల్లిదండ్రుల వద్దకు ఖమ్మం జిల్లాకు వెళ్లిపోయింది. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం లేదని మౌనిక ఆందోళనకు దిగింది. తనకు న్యాయం జరగడం లేదని.. తనకు ఒక బాబు ఉన్నాడని.. ప్రస్తుతం మళ్లీ ఏడు నెలల గర్భవతినని ఆవేదన వ్యక్తం మంథని అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించింది. మౌనిక మీడియాతో మాట్లాడుతూ తన భర్త ఏ పనిలేక ఖాళీగా తిరుగుతూ తాగి వచ్చి కట్నం కోసం వేధిస్తున్నాడని, మామ దగ్గరకి వెళ్లమని చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ ఆరోపించింది. మంథని పోలీస్ స్టేషన్లో గత నెల 12 న ఫిర్యాదు చేశానని , నెల రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది .సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మౌనికను మంథని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఫ్లడ్‌లైట్ల వైఫల్యానికి కారణమెవరు..?

### ఒడిశా ప్రభుత్వం సీరియస్

**కటక్:** భారత్-ఇంగ్లండ్ మధ్య కటక్ వేదికగా జరిగిన రెండో వన్డే సందర్భంగా ఆటకు ఫ్లడ్‌లైట్లు అంతరాయం కలిగించిన విషయం తెలిసిందే. ఫ్లడ్‌లైట్ల వెలుగని కారణంగా బారాబతి స్టేడియంలో 35 నిమిషాల పాటు ఆట నిలిచిపోయింది. దీంతో ఆటగాళ్లు కాసేపు మైదానాన్ని వీడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మ్యాచ్‌ను చూసేందుకు వచ్చిన అభిమానులూ ఇబ్బంది పడ్డారు. దీంతో ఈ ఘటనను ఒడిశా ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఒడిశా క్రికెట్ సంఘానికి షోకాజు నోటీసులు జారీ చేసింది. "30 నిమిషాలకుపైగా ఆట నిలిచిపోయింది. ఆటగాళ్లు, ప్రేక్షకులూ ఇబ్బంది పడ్డారు. ఈ వైఫల్యానికి కారణమెంటి..? బాధ్యులైన వ్యక్తులు, ఏజెన్సీలు ఎవరో గుర్తించండి. భవిష్యత్‌లో ఇలాంటివి చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో వెల్లడిస్తూ ఒడిశా క్రికెట్ అసోసియేషన్ వివరణ ఇవ్వాలి" అని ప్రభుత్వం తన నోటీసులో పేర్కొంది. పది రోజుల్లోగా ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఛేదనలో భారత్ 6.1 ఓవర్లలో 48/0తో ఉన్నప్పుడు ఫ్లడ్‌లైట్లు వెలగకపోవడంతో ఆటకు బ్రేక్ పడింది. అయిదు నిమిషాలు వేచి చూసినా వెలగకపోవడంతో ఆటగాళ్లు మైదానాన్ని వీడారు. "జనరేటర్‌లో సమస్యతో ఫ్లడ్‌లైట్ పోయింది. మరో జనరేటర్‌ను తెచ్చి కనెక్షన్‌ను ఇచ్చే సరికి ఆలస్యమైంది" అని ఓ అధికారి చెప్పాడు. ఈ మ్యాచ్‌కు వచ్చిన 45 వేల మంది ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయింది. స్టేడియంలో ఆరేళ్ల తర్వాత నిర్వహించిన తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఇదే. తాజా వైఫల్యం కారణంగా భవిష్యత్‌లో ఇక్కడ అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహణపై ఒడిశా క్రికెట్ అసోసియేషన్ సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. వరుసగా 3 రోజుల సెలవులు!

**విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఎందుకంటే వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి. విద్యార్థులకు ఒక సెలవులు వస్తున్నాయంటే చాలు తెగ సంబరపడిపోతుంటారు. అలాంటిది ఏకంగా మూడు రోజుల పాటు సెలవులు వస్తున్నాయంటే ఎగిరి గంతులేస్తారు. మరి ఈ మూడు రోజుల సెలవులు ఎందుకు రానున్నాయో చూద్దాం..**

సెలవుల కోసం పాఠశాల విద్యార్థులే కాదు.. కాలేజీ విద్యార్థులు కూడా ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులకు పండగే. ఫిబ్రవరి 14, 15,16 తేదీలలో సెలవులు వస్తున్నాయి.ఇక ఉద్యోగులు ఆదివారం కాకుండా వారంలో ఇంకో ప్రత్యేక సెలవేదైనా వచ్చిందో ఇక ఎంజాయ్ అనే చెప్పాలి. ఇలా ఒక్కరోజు సెలవు వస్తేనే విద్యార్థులు, ఉద్యోగులు సంబరపడిపోతుంటారు. అలాంటిది వరుసగా మూడు రోజులు సెలవు వస్తే ఎగిరిగంతేస్తారు విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, ఉద్యోగులకు ఈ నెలలో వరుస సెలవులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14,15, 16 మూడురోజులు సెలవులు వుండే అవకాశం కనిపిస్తోంది.

**ఫిబ్రవరి 14 (శుక్రవారం) సెలవు :** ఇదిలా ఉంటే తెలంగాణలో ముస్లిం జనాభా ఎక్కువగానే ఉంది. దీంతో వారి పండగలకు ప్రభుత్వం సెలవు ఇస్తుంది. ఫిబ్రవరి 14న కూడా షబ్-ఎ-బరాత్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం



ఆప్షనల్ హాలిడే ప్రకటించింది. కొన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించకపోయినా.. దాదాపు చాలా పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇక ముఖ్యంగా హైదరాబాద్ లోని పాతబస్తీ ప్రాంతంలో స్కూళ్లు, కాలేజీలకు ఫిబ్రవరి 14న తప్పకుండా సెలవు ఉండనుంది. ఇక మిగతా శాఖలకు కూడా సెలవు ఉండే అవకాశం ఉంది.

**వాలెంటైన్స్ డే..** ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే దినోత్సవం. ఆరోజు ఆప్షనల్ హాలిడే ఉండటం కాలేజీ యువతకు కలిసిరానుంది.

**ఫిబ్రవరి 15 (శనివారం) సెలవు :** ఇక ఫిబ్రవరి 15న (శనివారం) బంజారాలు ఆరాధ్యదైవంగా కొలిచే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా తెలంగాణలో బంజారా ప్రజలు ఎక్కువగానే ఉన్నారు. గతంలో బంజారాలు కూడా ఈ రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కూడా డిమాండ్ చేశారు. గత సంవత్సరం ప్రభుత్వం సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రకటించింది. ఇప్పుడు కూడా అలాగే సెలవు ఇవ్వాలనే డిమాండ్ చేస్తున్నారు బంజారాలు.

**ఫిబ్రవరి 16 (ఆదివారం) సెలవు:** ఇక 16న ఆదివారం. సాధారణంగా సెలవు ఉంటేంది. దీంతో విద్యార్థులకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి.

### రసవత్తరంగా నల్లగొండ -ఖమ్మం -వరంగల్

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!

**తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఇవాల్టితో నామినేషన్లు స్వీకరణ ముగియనుంది. ఫిబ్రవరి 27న ఎన్నికల జరగనున్నాయి. మార్చిన 3న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై సీరియస్‌గానే దృష్టి పెట్టాయి. ఇక, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ..**

నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది. పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్ సంఘాల మధ్య పోటీ వాడివేడిగా సాగుతోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు యూటీఎఫ్ ప్రయత్నిస్తుండగా, ఈ సారైనా గెలిచి కోల్పోయిన స్థానాన్ని నిలబెట్టుకోవాలని పీఆర్టీయూ పావులు కదుపుతోంది. మరో వైపు ఎలాగైనా బోణీ కొట్టాలన్న లక్ష్యంతో టీపీయూఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఆసక్తికరంగా



మారింది. వరంగల్-ఖమ్మం- నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు నగారా మోగింది. మార్చి నెల 29వ తేదీతో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికను నిర్వహిస్తోంది. నల్లగొండ కలెక్టరేట్‌లోనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగియనుంది. ఫిబ్రవరి 11న స్క్రూటినీ, 13వ తేదీన ఉపసంహరణ, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. కాగా, ఇప్పటి వరకు 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్లు దాఖలు చేశారు. ఇక, ఈ ఎన్నికకు నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 12 జిల్లాల్లో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా 24,905 మంది టీచర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ కూడా నల్లగొండలోనే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది.

**ఆసక్తికరంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నిక..** ప్రస్తుత ఎన్నికల్లో యూటీఎఫ్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, పీఆర్టీయూ తరపున శ్రీపాల్ రెడ్డితోపాటు ఒకప్పుడు కీలకంగా పని చేసిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. బీజేపీ అనుబంధ సంఘమైన టీపీయూఎస్ నుండి సరోత్తమ్ రెడ్డి, ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పోటీ పడుతున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నిక ఆసక్తికరంగా ఉంది. గత ఎన్నికల్లో పీఆర్టీయూ నుండి పోటీ చేసిన పూల రవీందర్ కు వ్యతిరేకంగా సరోత్తమ్ రెడ్డి బరిలో ఉండడంతో ఓట్లు చీలి పరోక్షంగా యూటీఎఫ్ విజయానికి దోహదపడింది. గత ఎన్నికల్లో బీసీ, ఓసీ నినాదం బలంగా పని చేయడంతో ఓటర్లు రెండు వర్గాలుగా చీలి పోయారు. దీనికి తోడు అప్పుడు ఎమ్మెల్సీగా గెలిచిన రవీందర్ బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం వివాదాస్పదమైంది. తర్వాత రవీందర్ రెండోసారి పీఆర్టీయూ, బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేయగా ఓటమి పాలయ్యారు.

**పీఆర్టీయూ చీలిక లాభం ఎవరికి...?**

ప్రస్తుత ఎన్నికల్లో పీఆర్టీయూ తరపున శ్రీపాల్ రెడ్డి పోటీ చేస్తుండడంతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదాన్ని భుజానికెత్తు కున్నారు. జాక్టో మద్దతు ఇస్తున్న రవీందర్ కు కొన్ని బీసీసంఘాలు మద్దతు ప్రకటించాయి. బిజెపి మద్దతుతో బరిలో దిగిన సరోత్తమ్ రెడ్డి.. టీపీయూఎస్ తోపాటు పీఆర్టీయూ ఓటర్లు తన వైపే ఉన్నారని చెబుతున్నారు. టీచర్లలో ఉన్న ప్రధాని మోదీ చరిష్మా తన గెలుపుకు దోహదపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న హర్షవర్ధన్ రెడ్డి లు కూడా గెలుపు పై ధీమాతో ఉన్నారు. ఈ నలుగురు అభ్యర్థులు గతంలో పీఆర్టీయూలో కీలకంగా వ్యవహరించారు. పీఆర్టీయూలో ఏర్పడిన చీలిక ఎవరికి కలిస్తోందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. దీంతో ఎమ్మెల్సీ పోరు రసవత్తరంగా మారింది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు యూటిఎఫ్ ప్రయత్నం.. సిట్టింగ్ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి మరోసారి యూటిఎఫ్ తరఫున బరిలో దిగారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందకు యూటీఎఫ్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరోసారి తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. గత ఆరేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్సీ కోటా కింద వచ్చిన రూ.9 కోట్ల నిధుల్లో 96 శాతాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులకల్పనకే ఖర్చు చేశారు. ఎమ్మెల్సీగా తనకు వచ్చిన అలవెన్స్, వేతనాన్ని కూడా సంఘానికే డిపాజిట్ చేశానని, కేవలం పెన్షన్ తోనే ఆరేళ్లుగా ఎమ్మెల్సీగా సేవ చేశానని ఆయన గుర్తు చేస్తున్నారు. పీఆర్టీయూలో పని చేసిన నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండడంతో పరిస్థితులు తనకే అనుకూలంగా ఉంటాయనే ధీమాతో ఆయన ఉన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల క్యాంపెయిన్ చేస్తున్నారు. టీపీటీఎఫ్ సహా లెక్చరర్లు, ప్రొపెసర్లు, గురుకులాల మద్దతును ఆయన కూడగడుతున్నారు.

**అందరి నినాదం ఒక్కటే..** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఒకే నినాదంతో ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. సీపీఎస్ రద్దు, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద జీతాలు, టీచర్ లందరికీ హెల్త్ కార్డులు, విద్యారంగాన్ని మరింత పటిష్టం చేస్తామని హామీలు ఇస్తున్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏల విడుదలకు చర్యలు తీసుకుంటామని ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు నెల రోజులు కూడా లేకపోవడంతో అభ్యర్థులు ప్రచారాన్ని స్పీడప్ చేశారు. పగటి పూట ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్న క్యాండిడేట్లు, రాత్రి వేళల్లో దావత్, విందు భోజనాలతో మీటింగ్ లు నిర్వహిస్తున్నారు. గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు ఆసక్తికరంగా మారిన ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది.

## 'డేటా ఫర్ డెవలప్‌మెంట్'.. పారిస్ వేదికగా ఇండియా ఏఐపై చర్చ..

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శాసిస్తోన్న తరుణంలో.. ఏఐ విధివిధానాలు, కృత్రిమ మేధస్సును భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఎలాంటి ప్రణాళికలు చేపట్టాలనే అంశంపై భారత్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోనుంది. రెండు రోజుల పాటు పారిస్‌లో జరుగుతోన్న ఏఐ యాక్షన్ సమ్మిట్ 2025లో..**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శాసిస్తోన్న తరుణంలో.. ఏఐ విధివిధానాలు, కృత్రిమ మేధస్సును భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఎలాంటి ప్రణాళికలు చేపట్టాలనే అంశంపై భారత్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోనుంది. రెండు రోజుల పాటు పారిస్‌లో జరుగుతోన్న ఏఐ యాక్షన్ సమ్మిట్ 2025లో ప్రధాని నరేంద్ర మోదీతో సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారు. ఈ సమ్మిట్‌లో ప్రభుత్వేతర సంస్థలైన AI 4 ఇండియా, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అండ్ గవర్నెన్స్ (CPRG) కలిసి సంయుక్తంగా 'డేటా ఫర్ డెవలప్‌మెంట్: బిల్డింగ్ AI ఇన్ ది గ్లోబల్ సౌత్' అనే పేరిట కీలకమైన ప్యానెల్ డిస్కషన్ నిర్వహించనున్నాయి. ప్రముఖ ఆర్థిక నిపుణులతో పాటు విధాన రూపకర్తలు ఇందులో పాల్గొని.. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో AI పాత్ర ఎంతమేరకు ఉండబోతోందన్న దానిపై చర్చిస్తారు. ఈ కార్యక్రమానికి కర్టెన్ రైజర్‌గా, AI 4 ఇండియా, CPRG స్పీకర్ లైనప్‌ను ఆవిష్కరించాయి. ఈ సెషన్‌లో భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అభిషేక్ సింగ్, AI4 ఇండియా సహ వ్యవస్థాపకులు శశిశేఖర్ వెంపటి, అలోక్ అగర్వాల్.. అలాగే CPRG డైరెక్టర్ రామానంద్, OECD సీనియర్ సలహాదారు సీన్ డౌగర్టీ, పార్టెక్స్ NV వ్యవస్థాపకుడు గుంజన్ భరద్వాజ్ పాల్గొన్నారు. CPRG డైరెక్టర్ రామానంద్ మాట్లాడుతూ "ఈ ప్యానల్ డిస్కషన్ మూడు కీలకమైన ఇతివృత్తాల చుట్టూ ఉంటుంది - డేటా సార్వభౌమాధికారం, గ్లోబల్ సౌత్, డేటాను ఎవరు నియంత్రిస్తారు.? అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు సమానంగా AI అభివృద్ధిని ఎలా నిర్ధారించగలవో అన్వేషిస్తాయి. ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక స్థితిస్థాపకతపై AI ప్రభావాన్ని విశ్లేషించడం, రేపటి శ్రామిక శక్తిని రూపొందించడం, AI- ఆధారిత యుగంలో కార్మిక మార్కెట్ల పరివర్తనను పరిష్కరించడం" లాంటి అంశాలు చర్చిస్తామని అన్నారు. AI4 ఇండియా సహ వ్యవస్థాపకుడు అలోక్ అగర్వాల్, CRG-i3బీ సెంటర్ ఫర్ ఇండో-యూరోపియన్ కో-ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, AI నిపుణుడు రవి కౌశిక్, క్లౌడ్‌డాన్ వ్యవస్థాపకుడు శ్రీరామ్ సుబ్రమణియన్ లాంటి ప్రముఖులు భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అభివృద్ధి, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి పలు ఆవిష్కరణలకు ఆద్యం పోశారు. అలాగే వీరందరూ కూడా భారత్‌లో AI విధానం, ఆవిష్కరణలను నడిపించడంలో కీలక పాత్ర పోషించారు.

### 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత

# ఆల్బెండజోల్ మాత్రలను మింగించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా**

**సుండిపెంట/శ్రీశైలం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మనం ఆనందంగా ఉండాలంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్








మాత్రలను మింగించి పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సుండిపెంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులి పురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల మనకు ఎన్నో సమస్యలు శరీరంలో ఉత్పన్న మౌతాయని కావున చేతులను, గోర్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగులు మన కడుపులోనే ఉంటూ మనం తినే ఆహారాన్ని అవి తింటాయని తద్వారా మనకు ఆహారం ద్వారా అందవలసిన బలాన్ని అవి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మన శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల శరీరం లో జీర్ణ సమస్యలు రక్తహీనత నీరసం కలుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ప్రధానోపాధ్యాయాలను ఆదేశించారు. జిల్లాలోని 1950 ప్రభుత్వ పాఠశాలలు, 147 జూనియర్ కళాశాలలో చదువుతున్న 4,29,000 మంది విద్యార్థులందరి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి రక్తహీనతను అధిగమించాలన్నారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీ మాప్ అప్ రౌండ్ లో కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, మెడికల్ అధికారులు, హై స్కూలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆక్రమణకు గురైన భూమిని

# ఇప్పించండి సారు..!

**ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి ప్రజా సమస్యల వేదికలో అందజేసిన వినతి పత్రం**

**నెల్లూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** ఎన్నోసార్లు కలెక్టరేట్లు చుట్టూ తిరిగినా కాళ్ళు అడుగుతున్నాయి తప్ప సమస్యకు పరిష్కారం కాలేదంటూ ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి సాయి



కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకెళ్తే రాళ్లపల్లి సాయి కృష్ణ కళ్యాణి మరియు ఆదిత్య కార్తీక్ అనువంశిక భూమిని కలిగి ఉన్నామని.. సదరు భూమి అమంచర్ల హెూం లేట్ గోతుర వారి కండ్రిక సర్వే నంబర్ 160 నుండి 176 మొత్తం 390 ఎకరాల విస్తీరణ కలిగి ఉందని అయితే 160 నుండి 175 సర్వే నెంబర్లు భూమి సుమారు 70 ఎకరాలు గ్రామస్తులు ఆక్రమించారని తెలిపారు. ఈ భూమి సీలింగ్ భూమిలో మారిపోయిందని ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారం అందలేదని చెప్పారు. ఆ భూమి ప్రభుత్వానికి మేము అమ్మ లేదు కనీసం ప్రభుత్వం మా దగ్గర నుండి కొనుగోలు చేయకుండా మా కుటుంబ సభ్యులు ఎవరు ఆ భూమి అమ్మకుండా గ్రామస్తులు విక్రయించి ప్రస్తుతం వినియోగించుకుంటున్నారని ఇది ఎలా సాధ్యం అంటూ ప్రశ్నించారు.. భూమి పరిమితులు సర్వే చేసి మాకు సహాయం చేయాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.. ఆ గ్రామముకు సంబంధించి చివుకుల సుశీలమ్మ 68 ఎకరాలు విక్రయించారని ఓరుగంటి అన్నపూర్ణ 7 ఎకరాలు విక్రయించిందని రాళ్లపల్లి సంజీవ్ కుమార్ 20 ఎకరాలు ఆక్రమణ చేశారని చెప్పారు.. అలాగే 106 సర్వే నెంబర్ లో 49.44 సెంట్లు నీటి ట్యాంక్ ఉందని కొంత భూమిని ఇతరులు ఆక్రమని ఇల్లు నిర్మించుకున్నారని చెప్పారు. అలాగే 428 సర్వే నెంబర్లు కూడా ఇదే పరిస్థితి అని ఇందులో ఉండగా 26 ఎకరాలు సర్వే చేయాల్సి ఉందని అన్నారు.. అయితే ఇవన్నీ ఇలా ఆధారాలతో మేము కలెక్టర్లు చుట్టు తిరిగినా కానీ అధికారుల మాపై దయించకపోగా మా పైన విరుచుకు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో దూరాల ఉద్యోగాలు చేసుకునే మాకు ఇక్కడ సమాచారం ఎలా తెలుస్తాయి అంటూ, కనీసం భూమిని గవర్నమెంట్ తీసుకునే ముందైనా ఒక సమాచారం అందించాలి కదా అంటూ ఆ సాఫ్ట్ వేర్ ఉద్యోగి కన్నీటి పర్యంతమయ్యారు. నాలుగు పత్రాల్లో భూమి సర్వే ఆక్రమణ భూమి సీలింగ్ భూములు మరియు ప్రభుత్వ పరిహారం పొందని అంశాల గురించి 2011 నుండి ఎమ్మార్వో మరియు వీఆర్వో అధికారులకు పలు లేఖలు పంపించిన ఇప్పటివరకు ఏమాత్రం స్పందన రాలేదని చెప్పారు. అయితే ఈ భూమికి సంబంధించి ఫీజులు కూడా చెల్లించామని కానీ భూ సర్వే జరగలేదని చెప్పారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్రంగా సర్వే చేసి ఆక్రమిత భూమికి న్యాయం చేయాలని ఆయన అభ్యర్థించారు.

# త్రీడి ఫార్ములాతోనే జీవితంలో విజయం

**సాంఘిక సంక్షేమ, జాయింట్...డైరెక్టర్ వి.జయ ప్రకాష్**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** సాధించాలనే కోరిక, సంకల్పం, క్రమశిక్షణలతో కూడిన త్రీడీ ఫార్ములా పాటిస్తే ఏ విద్యార్థి అయినా జీవితంలో విజయం సాధిస్తారని ఏలూరు



జిల్లా సాంఘిక సంక్షేమ, జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్ అన్నారు. స్థానిక అమీనాపేటలో గల బాలికల వసతిగృహ ప్రాంగణంలో ఏ.ఎస్. డబ్ల్యూ ఏలూరు ఏరియాలో గల 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిపుస్తకాలు బాగా చదివినవారు అన్ని పోటీ పరీక్షలో సఫలమవుతారని, సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల-ల్లోనూ, పాలిటెక్నిక్ కాలేజీల్లోనూ, ట్రిపుల్ ఐటీ కాలేజీలలోమ సీట్లు సాధిస్తారన్నారు. సాంఘిక సంక్షేను కార్యాలయ సూపరింటెండెంట్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ జవాబులు పదే పదే పునశ్చరణ చేయడం ద్వారా ఎక్కువ మార్కులు సాధిస్తారన్నారు. ఏ.ఎస్.డబ్ల్యూ బి.రమేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యకు 10వ తరగతే మొదటి మెట్టని, విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. ఈకార్యక్రమంలోఎం.హెచ్.సి ఏలూరు, 1, డబ్ల్యూ హెచ్ ఓ కొవ్వలి, కూచింపూడి, వసతి గృహ వార్డెన్లు వి. విజయలక్ష్మి, సత్యనారాయణ, రామారావు, సురేష్, రాజబాబు, రాధాదేవి, ఏలూరు బాలికల వసతిగృహ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీల బారి నుండి రక్షించాలని జేసీకి దంపతుల వినతి

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** తాము ఉంటున్న ఇంటికి రౌడీలు వచ్చి ఖాళీ చేయాలని లేనిచో చంపేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్న వారి నుండి రక్షణ కల్పించాలని కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన చెల్లుబోయిన వీరబాబు అతని భార్య అశ్వనిలు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు తన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వీరబాబు అశ్వని దంపతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతూ తాము ఏడేళ్ల నుంచి ఇంద్రపాలెం గ్రామంలో ఒక ఇంట్లో అద్దెకుంటున్నామని దాని యజమాని నల్ల సతీష్ కుమార్ ఆ ఇంటిని విక్రయిస్తున్నాడని తెలియజేయడంతో తామే కొనుగోలు చేస్తామంటూ సుమారు ఆరు నెలల క్రితం 15 లక్షల రూపాయలు నగదు ఇచ్చి ఒప్పంద పత్రం రాయించుకున్నామన్నారు. ఇదిలా ఉంటే సతీష్ కుమార్ కాకినాడ రూరల్ మండలంలోని స్వామి నగర్ గ్రామానికి చెందిన బలివాడ కిరణ్ మహేష్ అతని భార్య కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ జగ్గుమహంతి ఉమాలకు తమకు తెలియకుండా ఇల్లు విక్రయించారన్నారు. ఉమా తాము ఉంటున్న ఇంటిని చూసుకుంటుండగా ఆమెకు



ఇంటి కొనుగోలు నిమిత్తం సతీష్ కుమార్కు 15 లక్షలు ఇచ్చి ఒప్పంద పత్రం రాయించుకున్నామని చెప్పామని తెలిపారు. అయినా తాము కొనుగోలు చేశామని ఉమా రౌడీలను తీసుకువచ్చి ఇల్లు ఖాళీ చేయాలంటూ బెదిరింపులకు దిగడంతో కాకినాడ కోర్టులో కేసు వేశామని వీరబాబు అశ్వినిలు తెలిపారు. అప్పటినుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహించే ఉమా దంపతులు పలువురు రౌడీలను ఇంటి మీదకు పంపించి బెదిరింపులకు దిగేవారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు వివాదాల్లో ఉన్న భూములు కొనుగోలు చేయకూడదని కోర్టు పరిధిలో ఉన్న వాటి జోలికి పోకుండా ఉండాలని గొడవలు సృష్టించకూడదంటూ నిబంధనలు ఉన్నా తమ కుటుంబాన్ని ఉమా దంపతులు బెదిరింపులకు గురి చేస్తున్నారంటూ వీరబాబు అశ్వని దంపతులు జేసీని వేడుకున్నారు. తక్షణమే ఉమా పంపిన రౌడీల నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి వివాదాలు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్న బలివాడ కిరణ్ మహేష్ అతని భార్య ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ఉమాలపై చర్యలు తీసుకోవాలని వీరబాబు అశ్వని దంపతులు వేడుకున్నారు.

# డి ఏ అరియర్స్ విడుదల చేయండి

**మహానంది ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మహానంది దేవస్థానంలో పనిచేసే ఉద్యోగుల డి ఏ అరియర్స్ ను విడుదల చేయాలని వాదన వినవస్తుంది. దాదాపు సంవత్సరం నుంచి




డిఏ బకాయిలు నిలిచిపోయినట్లు సమాచారం. మిగిలిన బకాయిలు చెల్లించిన అధికారులు డి ఏ బకాయిలు మాత్రం విడుదల చేయలేదని తెలుస్తుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ఉద్యోగులకు డి ఏ అరియర్స్ విడుదల చేస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది. డి ఏ అరియర్స్ కు సంబంధించిన ఫైలు ముందుకు కదలడం లేదని అవరోపణలు వినవస్తున్నాయి. ఆలయ అధికారులు సంబంధిత పై ఫైళ్లను పక్కన పెట్టారా లేక అవి అధికారుల ముందు ఉంచాల్సిన సిబ్బంది ఆ పని చేయలేకపోతున్నారా అనేది తెలియ రావడం లేదు.

# రైతులు రుణాలను సకాలంలో చెల్లించండి

**బిల్డోన సొసైటీ సీఈవో హరికృష్ణ**



**చిప్పగిరి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** బెల్డోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తరపున రైతులు తీసుకున్న స్వల్పకాలిక రుణాలను, దీర్ఘకాలిగా రుణాలను మరియు రాజన్న చేయూత రుణాలను వెంటనే చెల్లించాల్సిందిగా బిల్డోన సొసైటీ సీఈవో హరికృష్ణ తెలిపారు. సోమవారం బెల్డోన సొసైటీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సొసైటీ నందు 4678 సభ్యులు ఉన్నారని, వారిలో 957 మంది రైతులు సొసైటీ నందు రుణాలు పొందారని తెలిపారు. బిల్డోన సొసైటీ నందు రైతులు సుమారు రూ.28 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఇందులో దాదాపు 20 కోట్ల వరకు మొండి బకాయిలు ఉన్నాయని, రైతులు వెంటనే స్పందించి బకాయిలను చెల్లించి, బిల్డోన సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. బకాయిలను చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### చక్రాయపేటలో ఘనంగా...

# బీటెక్ రవి జన్మదిన వేడుకలు

**చక్రాయపేట ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను చక్రాయపేట మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు



టిడిపి సీనియర్ నాయకులు లోమాడ భాస్కర్ రెడ్డి, బీసీ నాయకులు క్రిష్ణగిరి రమేష్ ఆధ్వర్యంలో బీటెక్ రవి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించు కొని భారీ కేకును పార్టీ శ్రేణులతో కట్ చేసి బీటెక్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు లోమాడ భాస్కర్ రెడ్డి, బీసీ నాయకుడు క్రిష్ణగిరి రమేష్ మాట్లాడుతూ మా నాయకుడైనటువంటి బీటెక్ రవి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని పులివెందులలో బీసీలకు పెద్ద పీఠం వేసిన ఘనత బీటెక్ రవి ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి పట్టెం అశోక్, వెంకట్రా మిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, మునిరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తిని వెంటాడిన చిరుత పులి..

**పట్టించుకోని అధికారులు..!**

**లింగాల ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కామసముద్రం గ్రామ పరిధిలో రెండు చిరుతపులులు చెరువు సమీపంలో కనిపించాయని రైతులు వాపోతున్నారు. రామాపురం గ్రామానికి చెందిన రైతు జితేందర్ రెడ్డి బైక్ పై వెళుండగా మార్గమధ్యంలో చిరుత వెంబడించినట్లు తెలిపాడు, లింగాల మండలం రామాపురం గ్రామ గుట్టల్లో చిరుత పులి మృతదేహం కనిపించిన విషయం అందరికీ తెలిసిందే, అలాగే సోమవారం రాత్రి ఇప్పట్ల గ్రామం లోని రైతు సూర్యుడు తోట వద్ద పులి అడుగు జాడలు కనిపించాయి అని రైతు తెలిపారు కానీ అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునారు అది మాత్రం చిరుత కాదు అని చెప్తున్నారు, చుట్టుపక్క గ్రామ ప్రజలు ఒంటరిగా పొలాల దగ్గరికి వెళ్లాలంటే వెన్నులో వణుకు పుడుతుంది, అని ప్రజలు సంబంధిత అధికారులు వెంటనే ఈ చిరుతలను పట్టుకోవాలని అధికారులను కోరుతున్నారు.



# పెన్షన్ ఇప్పించండి మహాప్రభు..!

**లేదా చనిపోయేందుకు అనుమతించండి సారు**

**32 సంవత్సరాలు యువకుడి ఆవేదన**

**నెల్లూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పెన్షన్ ఇప్పించండి మహాప్రభు లేదా చనిపోయేందుకు అనుమతి ఇవ్వండి సారు అంటూ నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం గౌరవరం గ్రామానికి చెందిన పిఠాన్ సంతోష్ బహదూర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం అతను మాట్లాడుతూ కరోనా కష్ట సమయంలో తనకు అనారోగ్య కారణంగా రెండు కిడ్నీలు లో ఒక కిడ్నీ చెడిపోయిందని తొలగించక పోతే ప్రాణాలకే ప్రమాదం అనే డాక్టర్లు చెప్పడంతో నాలుగేళ్ల



కింద టాకీడ్ని వ్యాధితో బాధపడుతున్న అతను నువ్వు ఎడమ సైడ్ కిడ్నీ తొలగించడం జరిగిందని తెలిపారు అయితే అప్పటి నుంచి ఒక కిడ్నీ తో మరింత అనారోగ్య సమస్యలు ఫాలో అవ్వడం ఏ పని చేసుకో లేకపోవడంతో అతను ప్రభుత్వ ఉన్నత అధికారులకు అర్జీ పెట్టుకొని పెన్షన్ మంజూరు చేస్తే తనకు ఒక ఆధారంగా ఉంటుందని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదు అని వాపోయారు . ప్రభుత్వం మారిన తర్వాత జిల్లా కలెక్టర్ కు కూడా వినతి పత్రం అందజేశారని పెన్షన్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ పని చేసుకోలేని తనపై దయ ఉంచాలని, ఆరోగ్యం సహకరించక నరకం చూస్తున్న తనపై విజ్ఞప్తి చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు తన పరిస్థితిని అర్థం చేసుకొని తన యందు దయంచి పెన్షన్ ఎక్కించే విధంగా కృషి చేయాలని అభ్యర్థిస్తున్నామని తెలిపారు.

### స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో...

# సహకార సంఘాలది కీలకపాత్ర

**అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారీ లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ




అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సహకార శాఖ, చేనేత, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, తదితర శాఖలు నిర్దేశించిన విధంగా సహకార సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, డిసిఓ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 11 ఫిబ్రవరి, 2025

# అధైర్య పడకండి పార్టీ కోసం పనిచేయండి

**రాబోయే రోజుల్లో మంచి రోజులు వస్తాయి**

**పామిడి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం పట్టణంలో ఉన్నటువంటి కార్యకర్తలకు అండగా ఉండాలని ఉద్దేశంతోనే జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీగా



కత్రిమల చెన్నకేశవరెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించే నాయకుడు చెన్నకేశవరెడ్డి అన్నారు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ పామిడి మండలంలో పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కచ్చితంగా పనిచేస్తే మనకు అండగా ఏ సమస్య వచ్చినా పార్టీ కోసం పనిచేసిన వారికి గుంతకల్ నియోజకవర్గం మాజి శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రేడ్డి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి అండగా ఉన్నారని హర్ష వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే మా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి పార్టీలకు అతీతంగా గతంలో ఎవరు ఆపద వచ్చిన పార్టీలకతీతంగా పని చేశారు ఇప్పుడు ఎప్పుడు ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కోసం కార్యకర్తల కోసం పనిచేసే నాయకుడు చెన్నకేశవరెడ్డి అన్నారు అందుకోసమే మనమందరం గ్రూపు రాజకీయాలు వదిలేసి మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో మనకు మన పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని నాగ శివ నీలకంఠ చుక్కల సూరి ఉమేష్ ఓబులేష్ తదితరులు తెలియజేశారు.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**





**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పట్టణంలో రజిని ట్రస్టు మరియురక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో మోహన్ సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేశ్ పాల్గొనడ మైనది మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని కన్నా వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేశు ఉదయ్ కుమారు జయ ప్రకాష్ శంకర తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత

**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పట్టణంలో రాంనగర్ కు చెందిన కీ శే పూజారి రామాంజనేయులు 64 సం గుండెపోటు తో మరణించగా విశ్వదీప సేవా సంఘం వారు




వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో విశ్వ దీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ జి.రాఘవేంద్ర, రఘువీర్.నేత్రాలను సేకరించడం జరిగింది నేత్రదానానికి సహకరించిన కుమారుడు పూజారి జగదీష్ కోడలు నటరాశ్రీ కుమార్తెలు పామశెట్టి శారదా,బీరే రాణి అల్లుళ్ళు ప్రసాద్, చంద్రమౌళి గారికి విశ్వదీప సేవా వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి ప్రెసిడెంట్ గాజుల సురేష్ కార్యదర్శి టి సి శేఖర్రెడ్డి, వి సుబ్రమాణ్యం,కేశవరెడ్డి,రఘు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటిపై విద్యుత్ తీగలు

**ఇంటికి తగులుతున్న విద్యుత్ తీగలు**

**పొంచి ఉన్న ప్రమాదం..స్పందించని స్థానిక విద్యుత్ శాఖ అధికారులు..!**

**నంద్యాల ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** విద్యుత్ లైన్ లాగిన విద్యుత్ సిబ్బంది తప్పిదం,వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలోని దేవనగర్ పరిధిలో బీసీ హాస్టల్ వెనక





గల కాలనీలో నివసించే ఇంటి గోడకు తగిలేలా విద్యుత్ తీగలు తగిలి (టచ్ అయ్యి) ఇంటికి కలెక్షన్ ఇచ్చిన షాడో లైన్మెన్ ప్రమాదం పొంచివుంది విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నా గాని పిర్యాదు చేసినా స్పందించని విద్యుత్ అధికారులు పలుమార్లు ఫోన్లు చేసినా కానీ ఎత్తలేని పరిస్థితి లైన్మెన్ ఉన్నతాధికారులు అదే కరెంట్ బిల్లు నెల దాటి రెండు రోజులు అయింది అంటే కచ్చితంగా కాదు కూడదు కట్టాల్సిందే అని ఇంటి దగ్గర ఉన్న మహిళలను బెదిరింపులకు పాల్పడుతున్న లైన్మెన్ సమస్య ఉందని ఫోన్ చేస్తే కనీసం స్పందించని లైన్మెన్ విద్యుత్ అధికారులు అని వాపోతున్న వార్డు ప్రజలు గతంలో ఎప్పుడే గాని ఇటువంటి ప్రాణాపాయ పరిస్థితి తలెత్తలేదు, కొన్ని రోజులుగా ఇంటికి విద్యుత్ తీగలు టచ్ అయ్యాయి ఇదే కాలనీలో ప్రతి వారం ఆదివారం చర్చికి వచ్చే ప్రజలు చిన్నారులు చాలా ఇబ్బందికరంగా ప్రాణాంతకంగా పొంచివుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు ఇంటికి టచ్ కాకుండా సరి చెయ్యమని స్తానిక విద్యుత్ సిబ్బందికి అధికారులకు గత కొన్ని రోజులుగా ఎంత చెప్పినా ప్రాధేయ పడినా తీగలు సర్దుబాటు చేయకపోవడం పట్ల ఎవడు చస్తే మాకేంటి అన్నట్లు వ్యవహరించడం అన్యాయం బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.,లైన్మెన్ ఉద్యోగి మహిళల పట్ల వినియోగ దారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ విద్యుత్తు ఏయి ఎడియి కలెక్టర్ కు చెప్పుకున్నా తనను ఎవరేమి చెయ్యలేరు అంటూ నిర్లక్ష్యపు సమాధానంతో విద్యుత్ వినియోగదారుల సహనాన్ని పరీక్షిస్తూన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది తప్పిదం సరిదిద్దమని ప్రదేయపడితే చూస్తాం చెపుతాం అంటూ కొన్ని రోజులుగా కాలయాపన చేస్తున్నారు. పెను ప్రమాదం అని తెలిసినా స్పందికపోవడం సమస్యను అధికారులకు వివరించి పరిష్కారానికి కృషి చేయాల్సిన ఉన్నతాధికారులు ఫోన్లో ఎత్తకపోవడం విశేషం సమస్యను మరింత జటిలం చేసేలా ప్రవర్తిస్తూ ఎవడు చస్తే మాకేంటి మాకేమీ కాదు అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యుత్తు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# సిఎం కార్యాలయం నుండి వచ్చిన...
# అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను చూడడం లో జాప్యం ఉండకూడదు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 17, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 12, డిఎస్ఓకు సంబంధించి 2, జిల్లా పురావస్తు అధికారి, కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పౌర సరఫరాల అధికారి, హౌసింగ్ పిడి, వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పిజిఆర్ఎస్ కు







సంబంధించి లాగిన్ లను ఓపెన్ చేసి దరఖాస్తులను చూడడం లో జాప్యం చేసిన అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పటికప్పుడు లాగిన్ ను ఓపెన్ చేసి అర్జీలను చూడడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు..డిఎస్డిఓ, సి.బెలగల్ తహశీల్దార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్, ఆలూరు, ఆస్పరి ఎంపిడిఓల లాగిన్ లలో వచ్చిన దరఖాస్తులను ఇంకా ఓపెన్ చేసి చూడలేదని, వెంటనే లాగిన్ లను ఓపెన్ చేసి చూసి అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి
# నివాళులర్పించిన ఇంతియాజ్

**నెల్లూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** నేడు మనం స్వతంత్రంగా జీవనం సాగిస్తున్న మన హక్కులను మనం కాపాడుకుంటున్న అంటే మహాత్మా గాంధీ ,మన దేశానికి రాజ్యాంగాన్ని






రచించిన వారిలో ప్రముఖ భూమిక పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారు రచించిన రాజ్యాంగమే అని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషనర్ డాక్టర్ ఇంతియాజ్ పేర్కొన్నారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ నేటికీ మనల్ని ముందుకు నడిపిస్తోంది, అలా నే ఎందరో స్వతంత్ర సమరయోధులు కృషి కూడా ఉంది అని వారిలో ఒకరైన జాకీర్ హుస్సేన్ మన దేశానికి 1967 నుండి 69 వరకు భారత మూడవ రాష్ట్రపతిగా సేవలందించడం జరిగింది అని తెలిపారు నేడు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏపీ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇలాంటి మహనీయులు స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉంది అలా అని ప్రతి ఒక్కరు కూడా తమ హక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని ఏదైనా సమస్యలు ఉంటే మేము మీకు సహాయం చేసేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# నిట్టూరులో ఉచిత కంటి పరీక్షలు

**యాడికి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండల పరిధి లోని నిట్టూరు గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయఅంధత్వనివారణ కార్యక్రమంలో



భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 43మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 4గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయిం చుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అంద చేశారు. కార్యక్రమం లో 104 డి ఇ ఓ ఏ అనిల్ యం పి హెచ్ ఏ లుమద్దిలేటి. బీ .సరస్వతీ ,ఆశా కార్య కర్తలు రాజేశ్వరి ,కొత్తపల్లి ఆశా వర్కర్ నాగేశ్వరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మాఘమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు


**పామిడి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా మూల విరాట్ కి ప్రత్యేక పూజలు చేశారు శివమాల ధరించిన భక్తాదులు మాట్లాడుతూ మాఘ మాసంలో సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని అలంకరించారు ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం మహిమ గల మహనీయుడు శంభో శంకర హర హర మహదేవ



అంటే కోర్కెలు తీర్చి భోగభాగ్యాలు ప్రసాదించే భోగేశ్వరుడి దేవాలయం ప్రత్యేక దేవస్థానముగా గుర్తింపు ఉన్నది గతంలో శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఇప్పటివరకు స్వామి మహిమలు అద్భుతంగా ఉంటాయని బాక్తాదులు తెలియజేశారు.

### శ్రీ త్రయంబకేశ్వర స్వామి దేవాలయం నందు జరిగిన
# సామూహిక వివాహాల కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి

**కౌతాళం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండల కేంద్రం నందు పార్వతీ సమేత శ్రీ త్రయంబకేశ్వర స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా బసవ పురాణం




ముగింపు మరియు ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి హాజరైనారు. ముందుగా వై ప్రదీప్ రెడ్డి శ్రీ త్రయంబకేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవ కార్యాలతో పాటు ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమం జరపడం చాలా శుభపరిణామమని, ఇలాంటి కార్యక్రమాలకు రాంపురు రెడ్డి సోదరుల తరుపున తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు ప్రహ్లాద చార్,వైస్ యంపిపి బుజ్జి స్వామి, మసోమిరెడ్డి, మల్లికార్జున,చంద్రయ్య స్వామి,పాల్ దినకరన్, అవతారం,బీమేష్,వడ్డే రాము,చక్కెర తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ప్రభుత్వ భూములను కాపాడండి

**అక్రమ లేఔట్ లు వేస్తున్న పచ్చిపులుసు వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోండి**


**ఆత్మకూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** ఆత్మకూరు పులపాలక సంఘంలో నెల్లూరు నగరవాసి పచ్చిపులుసు వెంకటేశ్వర్లు వ్యాపార భూములను కొనుగోలు చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని సదరు వ్యక్తి కేవలం కొంతమంది తీసుకొచ్చుకొని నుడా డిటిసి మున్సిపల్ అనుమతులు లేకుండా ప్లాట్లు విక్రయిస్తున్నారని. వీటి పైన కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సీమాంధ్ర మాజీ రిజర్వేషన్ పోరాట సమితి పండిట్ సుబ్బయ్య అన్నారు. సోమవారం ప్రజా సమస్యల వేదికలో ఆయన కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు..అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ లేఔట్ లో ఆత్మకూరు గ్రామ పంట కాలవలను అలుగు వాగు సస్మశాన భూములను ఆక్రమించుకొని ప్లాట్లు గా మార్చి విక్రయం చేసి అమ్ముతున్నారని తెలిపారు. సర్వేనెంబర్ 898 ఆత్మకూర్ చెరువు అలుగు కాలువ ప్రాంతాన్ని ఆక్రమించుకొని సుమారు ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయించారని తెలిపారు 2012 వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన స్పార్క్ సిటీ లేఔట్ లో కూడా ఇతని భాగస్వామిగా ఉండేవాడని చాలా కాలం క్రితమే



విక్రయించిన ప్లాట్లు కొరకు ఏర్పాటు చేసిన రోడ్లను అడ్డంగా నిర్మాణం చేస్తున్నాడని మండిపడ్డారు మరొక రోడ్డు తవ్వి రోడ్డును ఆటంకపరిచి ఉన్నారని సర్వేనెంబర్ 213 ఆత్మకూరు చెరువుకు సంబంధించిన 56 సెంట్లు విస్తరణ గల కాలువను వెంకటరావుపల్లి నరసరావు పురం గ్రామం పొలాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. ఆ కాలువను ఆక్రమించి కాలువ చుట్టూ ప్రహరీ గోడను కూడా నిర్మించారు అని చెప్పారు. ఈ కాలవ నీరు పొలాలకు స్వేచ్ఛగా అందకుండా తూములు బిగించి రైతులకు ఆటంకం కనిపిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే వెంకటరావుపల్లి నరసరావుపల్లి గ్రామాల దళిత రైతులు వారి పొలాలను నీరు అందని కారణంగా పొలాలు బీడు బారుతున్నాయని అన్నారు ఉన్నతాధికారులు సహాయ సహ అందించి దళితులు పొలాలలో నీళ్లను పోయే విధంగా పచ్చిపులుసు వెంకటేశ్వర పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్లాట్లకు రహదారి సౌకర్యాలను పునరుద్ధించాలని సాగునీటికి రైతులకు అందించాలని కలెక్టర్ కోరారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం



**దేవనకొండ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల ఫారెస్ట్ వెలసిన చెన్నకేశవస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి కళ్యాణ మహోత్సవాన్ని వాల్మీకి ఛైర్మన్ బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వామివారికి కళ్యాణం మహోత్సవం జరిపించే అవకాశం తమకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## లింగాల లో ఘనంగా బీటెక్ రవి
# పుట్టినరోజు వేడుకలు



**లింగాల ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను లింగాల మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు టిడిపి సీనియర్ నాయకులు దేవి రెడ్డి సంజీవ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. లింగాల హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కి అవసరమైన పెన్నులు పెన్సిల్లు మొదలగునవి అందజేశారు అనంతరం కేక్ అని కట్ చేసి స్వీట్లను పంచారు ఈ కార్యక్రమంలో తిరుపాల్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ, సాయి, రాజగోపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి తలెత్తుకుండా చర్యలు తీసుకోండి: సిపిఐ


**దేవనకొండ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండలంలోని అనేక గ్రామాలలో రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల



కార్యదర్శి ఎం. నరసరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్పందన కార్యక్రమంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో సూర్యనారా యణకు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో చాలా గ్రామాలలో మంచినీటి కొరతతో ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బండగట్టు వాటర్ స్కీం ద్వారా సరఫరా అయ్యే నీళ్లు పైపులైన్ ల లీకేజీల వలన అనేక గ్రామాలకు మంచినీళ్లు సరఫరా కావడం లేదన్నారు. మండలంలో రాబోయే వేసవికాలం లో పెళ్లిళ్ల, ఉరుసులు, దేవరలు తిరుణాల లు, ఉన్నందువలన ప్రజలు మంచినీళ్లు కోసం ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున ఆర్డబ్ల్యూఎస్ అధికారుల చొరవతో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నా యకులు సుల్తాన్,భాస్కర్,నరసింహ,రఫీ, అంజనేయ, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన ఉద్యానవనంగా
# బోటు క్లబ్ పార్క్ ఎమ్మెల్యే నానాజీ

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పార్కు సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకుగాను బోటు క్లబ్ ఉద్యానవనాన్ని మరింత ఆకర్షణీయంగా



తీర్చిదిద్దనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గుడారిగుంటలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో బోటు క్లబ్ ఉద్యానవనం లో నగర వనాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరుతూ వాకర్స్ సంఘ ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో అతిపెద్దదైన ఉద్యానవనం బోటు క్లబ్ పార్క్ అని దీనిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నగర, పట్టణాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు నగరవనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ తోబాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే ఈ నగర వనాల లక్ష్యం అని అన్నారు. పార్కులో ఉన్న చెరువు మధ్యలో ఐలాండ్ మీద బుద్ధుని విగ్రహం పెట్టడానికి గతంలో ప్రయత్నం జరిగిందని కానీ సాధ్యం కాలేదని అన్నారు .రానున్న బుద్ధ పౌర్ణమిని దృష్టిలో పెట్టుకుని బుద్ధుని విగ్రహం వద్ద లైట్లు వేయడానికి అధికారులతో సంప్రదిస్తానని నానాజీ తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, గల్లా సుబ్బారావు, రాజా, గోపి తదితరులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## వసంతోత్సవంగా మారిన
# జన్మదినోత్సవం

### బీటెక్ రవి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న కూటమి శ్రేణులు

**పులివెందుల ఫిబ్రవరి10 సూర్య న్యూస్:** పులివెందుల తెదేపా ఇంచార్జ్ (బీటెక్ రవి) మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం



జనసంద్రంగా మారింది ఆత్మీయ నేత బీటెక్ రవి కి జన్మదినోత్సవం వసంతోత్సవంగా మారింది.ప్రజానేతకు జనస్పందన వెల్లువెత్తడంతో నియోజకవర్గంలో సందడి వాతావరణం నెలకొంది కేకుల కటింగ్ కార్యక్రమాలతో యువత కదం తొక్కింది పులివెందులలో తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు జనం క్యూ కట్టారు.నిరాడంబర జీవితాన్ని ఆస్వాదించే పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)నేడు 55వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు.నీతి, నిజాయితీతో కూడిన వ్యక్తిత్వంతో అశేషంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రతి ఏడాదిలానే తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవడానికే బీటెక్ రవి ఇష్టపడినా, పార్టీ శ్రేణులు, అభిమానులు మాత్రం భారీగా నిర్వహించడానికే మొగ్గ చూపారు. బీటెక్ రవి ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. పుట్టినరోజు సందర్భంగా పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం...
# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

### పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఫిబ్రవరి 10సూర్య న్యూస్ :** చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుంద న్నారు.. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒకరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.... ఏదైనా కారణం చేత 10 వ తేదిన మాత్రలు అందని పిల్లలకు 17 వ తేదీన మాత్రలను అందచేస్తారని కలెక్టర్ తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని, అందువల్ల విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముద్రించారని, ప్రతి రోజు పాఠశాలలో ప్రార్థన చేసే సమయంలో వాటిని చదవాలని కలెక్టర్





ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు . తెలిపారు.. భోజనం తినకముందు, తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.. అదే విధంగా గోళ్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పండ్లను శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల తన ఇంటి పక్కనే ఉందని, పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ప్రార్థన నిర్వహించే సమయంలో కానీ, పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి వెళ్ళేటప్పుడు విద్యార్థులు చాలా క్రమశిక్షణతో క్యూ లైన్ లో వెళ్లడం గమనించడం జరిగిందని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ నులిపురుగుల నివారణ పై ప్రశ్నలు వేసి, వారి సమాధానాల ద్వారా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, %=దీూఖ ్రూ% డాక్టర్ శైలేష్ కుమార్, వైద్యాధికారి మాధవి, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరకు వేళాయే.!

### ఈ నెల11నుండి15 వరకు జరగనున్న జాతర

### ముస్తాబు అవుతున్న వన దేవతల గద్దెలు

**మణుగూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండలంలోని తోగ్గూడెం గ్రామంలో కొలువై ఉన్న సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు వేళయ్యింది. ఈ నెల 11 నుండి 15



వరకు జరిగే వన దేవతల చిన్న జాతరకు పరిసర ప్రాంతాల నుండి గిరిజనులు, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయ కమిటీ చైర్మన్ ఊకే వీరయ్య, వైస్ ఛైర్మన్ బొగ్గం రాజు, కమిటీ మెబర్లు భావిస్తున్నారు. గిరిజనుల కుల దైవం ఇలావేల్పు సమ్మక్క-సారలమ్మ వన దేవతల జాతర ప్రతి ఏటా ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి సహకారం అందిస్తుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వన దేవతల పరిసరాల్లో సింగరేణి సారధ్యంతో శుభ్రం చేయిస్తున్నారు. వన దేవతల ఆలయం, ప్రధాన ద్వారం, గద్దెలకు విద్యుత్ దీపాల అలంకరణ, వివిధ రకాల రంగులతో సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. గద్దెల వద్ద తోపులాట జరగకుండా స్టీల్ పైపులతో చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేశారు.

**జాతర మొదలయ్యేది:-** తోగ్గూడెం గ్రామంలో కొలువై ఉన్న సమ్మక్క-సారలమ్మ చిన్న జాతర నేడు మంగళవారం అర్ధరాత్రి మండె వెలిగిస్తారు. మండె వెలిగించడంతో జాతర మొదలైనట్లుగా భావిస్తారు. తర్వాత రోజు బుధవారం మధ్యాహ్నం వన దేవత అయిన సారలమ్మ తల్లి ఆవిరి కుండలను ఆలయ పూజారి పర్శిక రాజమ్మ గిరిజన సంప్రదాయాల నడుమ గద్దెల పైకి తీసుకువస్తారు. 13న గురువారం సాయంత్రం సమ్మక్క దేవత ఎర్ర జెండాల కర్రలతో గిరిజన సంప్రదాయ నృత్యాలతో సంకులు గద్దెలకు చేరుకుంటాయి. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం వన దేవతలు తిరిగి వన ప్రవేశం చేయడంతో సంబురాలు ముగిస్తాయని ఆలయ కమిటీ మెంబర్లు కొమరం సైదులు, పులిమాద్రి వీరభద్రం, పిసోడి పుల్లారావు, ఇమ్మడి విరస్వామి, కొరసం రవి, ఊకె మంగ, కొమరం నిర్మల, కొమరం సరిత, అడబాల సత్యవతి, మడకం గోపమ్మలు మీడియాకు తెలిపారు.

## రైతు ఐడీ కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**దేవనకొండ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** రైతు ఐడీ కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని వ్యవసాయ అధికారి సురేశ్ బాబు, ఏడీఏ మోహన్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని నెల్లిబండలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు.వారు మాట్లాడుతూ రైతు ఐడీ కోసం రైతు సేవ కేంద్రం లో ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే మండలంలో 23,000 మంది రైతులు ఉన్నారని, ఈనెల ఆఖరులోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం వేడుకలు





**డోన్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పట్టణం లో పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా హెల్త్ అసిస్టెంట్ సునీత మాట్లాడుతూ పరిసరాల్లో ప్రజలు బహిర్భూమికి వెళ్లినప్పుడు, నులిపురుగులు ఏర్పడి, పిల్లలు ఆడుకు నేటప్పుడు చేతులు తాకడం ద్వారా అవి శరీరంలోకి వెళ్ళి, అనారోగ్య సమస్యలు నెలకొని ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మాత్రలు వాడడం వల్ల నులిపురుగులు నశించి ఆరోగ్యవంతులుగా తయారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, బాబు,సుబాన్, మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.

# ఏవో భూషణమా... మజాకా...!


### ఆర్డీవో కార్యాలయమా...లేదా రెస్ట్ (గెస్ట్) హౌసా..!... కార్యాలయాన్ని తన గెస్ట్ హౌస్ గా మార్చుకున్న ఏవో

### విధులు నిర్వహించే సమయంలోనూ నిదరోతున్న ఏవో..?...ఉన్నతాధికారులకు తెలిసినా... చర్యలు శూన్యం..!

**గుంతకల్లు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** ఉద్యోగులకు తాము పని చేస్తున్న కార్యాలయం అంటే అన్నం పెట్టే అక్షయపాత్రతో సమానం. అలాంటి కార్యాలయంకు రోజువారీగా ఉద్యోగులు తమ పనులు చేసుకుని తిరిగి సాయంత్రం అవ్వగానే తమ ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి తన జీవనం గడపటం ప్రతి ఒక్క ఉద్యోగిలోను పరిపాటి. అలాంటి కార్యాలయాన్ని గుంతకల్లు లోని ఆర్డిఓ కార్యాలయంలో ఓ ఉద్యోగి మాత్రం తాను చెప్పిందే వేదం తాను చేసిందే పని అన్న చందంగా కార్యాలయాన్ని ఉదయం పూట తన పని చేస్తూ సాయంత్రం అవగానే తన రెస్ట్ గెస్ట్ రూమ్ గా మార్చుకున్న సంఘటన గుంతకల్లు పట్టణ కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే... గుంతకల్లు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏవో గా పని చేస్తున్న భూషణం ఎన్నికల అనంతరం వేరే ప్రాంతం నుండి గుంతకల్లు డివిజన్ కు బదిలీపై ఏవోగా వచ్చారు. వచ్చిన కొత్తలో తాను కార్యాలయంలో కొద్దిరోజుల వరకు పనిచేస్తూ రాత్రి సమయంలో కూడా తన లగేజీతో అక్కడే ఉండేవారు. అయితే స్థానికంగా ఉన్న ప్రజలు అధికారులు కార్యాలయ సిబ్బంది ఆయన కొత్తగా వచ్చారు ఇల్లు బాడుగ దొరికేంతవరకు ఇక్కడే ఉంటారని అలాంటి వ్యక్తికి ఎవరైనా సహకరించాల్సిందేనని గమ్మున ఉన్నారు. అయితే ఆయన ఉదయం ఉద్యోగం చేస్తూ రాత్రి కూడా అక్కడే బస చేయటంతో తనకు ఇబ్బందిగా ఉందని అనుకున్నారో ఏమో ఏకంగా తన కార్యాలయంలోనే తాను పడుకునేందుకు కోసం ప్రత్యేకంగా మంచాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అది అలా ఉండగా తాను రెస్ట్ చేసి వచ్చేంతవరకు తన రూములో ఎవరూ కూడా రాకూడదని దీనికోసం తన గది బయట తోటి అధికారులు సిబ్బంది లోపలికి ఎవరికీ పంపరాదని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన రెస్ట్ చేసి తిరిగి విధులలోకి





వచ్చేంతవరకు వచ్చిన ప్రజలు ఏదైనా పని కోసం వచ్చిన అధికారులు సైతం ఆయన పర్మిషన్ లేకుండా కార్యాలయ ఆవరణలోకి ఎవరు అడుగు పెట్టరాదని తన కిందిస్థాయి చిరుద్యోగులకు హుకుం జారీ చేశారు. ఈ హుకుం తో అటు చిరుద్యోగులలోను కార్యాలయంలో పని కోసం వచ్చిన ప్రజలలోను ఆయన తీరుపై అందరూ విస్తుపోవటం, అలాగే ఆయన పనితీరుపై కూడా వారిలో పలు అనుమానాలకు తావిచ్చింది. దీంతో ఆ నోట ఈ నోట బయటికి కార్యాలయంలోనే ఏవో భూషణం ఉదయం కార్యాలయం రాత్రి గెస్ట్ హౌస్ గా కార్యాలయాన్ని ఉపయోగిస్తున్నారన్న మాటలు వినిపిస్తుండటంతో ఈ తతంగం అంతా కూడా వీడియో చిత్రీకరించడానికి పలువురు విలేకరులు వెళితే వారిపై ఆ అధికారి చిర్రుబుర్రుమంటూ విలేకరులపై బెదిరించటం మొదలుపెట్టాడు. ఈ విషయాన్ని తన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చలనం లేకపోవడంతో ఆ అధికారులు చేసిందే పనిగా చెప్పిందే వేదంగా తయారై, ఆ అధికారి తనపై వీడియోలు చిత్రీకరించడానికి వచ్చిన పలువురు విలేకరులపై ఎదురుదాడికి దిగుతూ తిరిగి వారిపైనే విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ కేసులు బనాయించటం బెదిరించటం ఆ ఏవో భూషణం తీరుగా మారింది. వివిధ ప్రజా సంఘాల వారు మాత్రం తీరుపై మండిపడుతూ కార్యాలయంలోనే ఉంటూ పలు కీలక ఫైళ్ళను తారుమారు చేస్తున్నారని ప్రజాసంఘాలవారు ఆరోపణలు చేసిన ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరించటం చూస్తే ఆ అధికారిపై ఉన్నతాధికారులకు ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుంది. అంతేకాకుండా వీడియో చిత్రీకరించడానికి వెళ్లిన వారిని సైతం పర్మిషన్ లేకుండా కార్యాలయా ఆవరణంలోకి అడుగుపెట్టరాదని విలేకరులు అంటే కేవలం అక్రిడేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే విలేకరులని వారు మాత్రమే రావాలని విలేకరులపై కొత్తగా ఆంక్షలను సైతం మొదలుపెట్టాడు ఆ ఏవో భూషణం. అయితే ఇవన్నీ అందరికీ తెలిసిన ఉన్నతాధికారులు మాత్రం ఆ ఏవో భూషణం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు మరియు అదే కార్యాలయంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు ఉన్నతాధికారుల తీరుపై ప్రశ్నిస్తున్నారు. మరి ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఏవో భూషణం పై చర్యలు తీసుకుంటారా లేదా అదే కార్యాలయాన్ని గెస్టు రెస్ట్ రూమ్ గా తాము కూడా మలుచుకుంటారా... వేచి చూడాలి మరి...!

### జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల

# నివారణ దినోత్సవం

**గోరంట్ల ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల నందు సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని




చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం ల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, రఘునాథ రెడ్డి, బాల మోహన్ మరియు కళాశాల అధ్యాపకులు ఆర్షియా, సుహాసిని మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### పేరాబత్తుల రాజశేఖర్ కు రావులపాలెంలో

## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం ఫిబ్రవరి 10సూర్య న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీయే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి ఏలూరు వెళ్తున్న పేరాబత్తుల





రాజశేఖర్ కు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివి గణేష్ కుమార్,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,వాసిరెడ్డి రాంబాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా కొత్తపేట నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,కరుటూరి నరసింహారావు,పాలూరి సత్యానందం, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు,కేతా శ్రీను,కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు బాబీ,తోట స్వామి,అంబటి కిషోర్,అయినవిల్లి సత్తిబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా కార్మికులకు

# వెంటనే జీతాలు చెల్లించాలి

**గోపాలపురం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** సత్య సాయి కార్మికులు తమ 7 నెలల జీతాలు పెండింగ్ పీఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలని కార్మికుల పట్ల కాంట్రాక్టర్ అధికారుల నిరంకుశ





వైఖరి విడనాడాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సోమవారం గోపాలపురం సత్యసాయిబాబా పంపు హౌస్ వద్ద విలేకరుల సమావేశంలో. ఈ సందర్భంగా సత్య సాయి బాబా కార్మిక అధ్యక్ష కార్యదర్శులు జి శివ సత్యనా రాయణ, ఆచంట సత్యనారాయణ లు మాట్లాడుతూ లక్షలాది మందికి శ్రీ సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి శుద్ధ జలాలను అందిస్తూ ప్రజల దాహార్తిని తీర్చుతున్నామన్నారు. ఏడు నెలలుగా జీతాలు లేకపోయినా పనిచేస్తున్న కార్మికులను జీతాలు ఇవ్వాలని ఇటీవల ఏలూరు కలెక్టర్ ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక ద్వారా జీతాల గురించి ఫిర్యాదు చేయగా సంబంధిత డిపార్ట్మెంట్ కాంట్రాక్టర్ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. టెండర్ అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వం ఇచ్చే బిల్లులతో సంబంధం లేకుండా సంబంధిత కాంట్రాక్టర్ ప్రతి నెల జీతాలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ కట్టాలని నిబంధన ఉన్న సంబంధిత కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అధికారులు కాంట్రాక్టర్ పట్ల ఉదారత చూపించడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పించి ప్రాజెక్టు నిర్వీర్యం కాకుండా సక్రమంగా కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. లేనిపక్షంలో కార్మికులు తీవ్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బొంత బాబు వరప్రసాద్, చాదరాశి పోసి బాబు, సహాయ కార్యదర్శి రవీంద్ర, యూనియన్ సభ్యులు దాసరి రవి, పుచ్చకాయల ప్రసాద్, వార రేగులయ్య అల్లు రాజు, బాబు భాస్కర్, కార్మికులు పాల్గొన్నారు.

# కార్పోరేటుకు ధీటుగా బోధన

### 5 ప్లస్ విద్యార్థులను బడిలో చేర్పించాలి

**గోపాలపురం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** 5 ప్లస్ విద్యార్థులను బడిలో చేర్పించాలి..మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల ఉప్పరగూడెం ఆఫ్ గోపాలపురంలో ప్రధానోపాధ్యా యులు



బోడ వెంకటలక్ష్మి అధ్య క్షతన, సిఆర్పి కొయ్య నాగరాజు ఆధ్వర్యంలో "ఎన్రోల్మెంట్ డ్రైవ్" నిర్వహించారు. సోమవారం అంగన్వాడి టీచర్ అయినపర్తి వెంకటలక్ష్మి సెంటర్ నుండి పదిమంది విద్యార్థులను "ప్రీ ప్రైమరీ" సర్టిఫికెట్ తో పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మిమాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, బాగ్స్, బెల్టు, షూ, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్ మీడియం విద్య, "అమ్మకు వందనం" మొదలగు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు పేదలకు ఒక వరమని, ప్రభుత్వ పాఠశాలలు నేటి కాలంలో కార్పొరేట్ స్కూల్స్ కి ధీటుగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు మీ పిల్లలను అందుబాటులో ఉన్న "ప్రభుత్వ పాఠశాల"లో చేర్పించి విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అత్తంటి శ్రీదేవి, సదా దుర్గ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు 2,01,000 విరాళం



**ఆత్రేయపురం ఫిబ్రవరి 10సూర్య న్యూస్ :** వాడపల్లి ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం అందజేశారు. కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఏడు ప్రదక్షిణాలు ఏడు వారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకుంటున్నారు. ఇదే తరహాలో విరాళాలు కూడా భారీగా సమర్పించుకుని వారి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఏలూరు కు చెందిన సత్తి పూర్ణచంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులు కలిసి సుమారు .2,01,000 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

# డా.అడ్డాలకు ఐడిఏ జాతీయ దంత వైద్య సదస్సులో జాతీయ పురస్కారం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** చెన్నై ట్రేడ్ సెంటర్ లో నిర్వహించిన జాతీయ దంత వైద్యుల సదస్సు లో కాకినాడ కి చెందిన డా. అడ్డాల సత్యనారాయణ కు రాష్ట్ర సి డి హెచ్ కన్వీనర్ గా సమాజసేవ లో ఆయన చేసిన సేవలకు జాతీయ స్థాయి లో ఉత్తమ సి డి హెచ్ పురస్కారం లభించింది. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ అధ్యక్షులు డా వి వి రావు మాట్లాడుతూ"మన కాకినాడ లో గత రెండున్నర దశాబ్దాలుగా దంత వైద్యం తో పాటు ఎన్నో ప్రజోపకార సేవా కార్యక్రమాలు చేపట్టిన డా.అడ్డాలకు ఈ జాతీయ పురస్కారం లభించటం మాకందరికీ చాలా ఆనందకరం అని అన్నారు. రాష్ట్ర ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ అందుకున్న రెండవ జాతీయ పురస్కారమని ఆయనకి తన వృత్తి పట్ల ఎంత నిబద్ధత ఉందో సమాజసేవ పట్ల కూడా అంతే ఉండటం హర్షదాయకమని అన్నారు. కాకినాడ ఐ




ఎమ్ ఎ కార్యదద్శి డా. చిట్ల కిరణ్ మాట్లాడుతూ" ఎవరైనా కష్టాలలో ఉన్నారు అంటే తక్షణమే స్పందించే గుణం డా అడ్డాల సొంతమని ఆయన ఇటువంటి పురస్కారాలు మరెన్నో తీసుకోవాలని ఆకాంక్షించారు. డా. అడ్డాల మాట్లాడుతూ" నాకు ఈజాతీయ పురస్కారం లభించటం చాలా ఆనందకరం గా ఉన్నదని నా ఈ సమాజసేవ ప్రయాణం లో నాకు తోడు గా నిలచిన నా గురువులకు మిత్రుల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటునానానని రాబోవు రోజులలో మా సత్య దంత వైద్యశాల తరపున మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. డా అడ్డాల ని అభినందించిన వారిలో డా చక్రపాణి, డా వై కళ్యాణ్ చక్రవర్తి, డా రఘురామ్ ,డా నాగేంద్ర ,డా సిరాజ్, డా చైతన్య ,డా కిరణ్ ,డా మనోజ్, డా రాజ్ కుమార్, డా గోరంట్ల సతీష్ ,డా కాదా వెంకట రమణ, కిషన్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరుల ఉన్నారు.

### విద్యుత్ అంతరాయం కలగకుండా

# చర్యలు తీసుకోండి

**: విద్యుత్ శాఖ ఏ.డి**

**మహానంది ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల



విద్యుత్ శాఖ ఏ.డి సుబ్రహ్మణ్యం స్థానిక ఏ ఈ ప్రభాకర్ రెడ్డిని ఆదేశించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఏఈకి సూచించారు. ఉత్సవాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండి భక్తులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ కు అంతరాయం లేకుండా చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అదనపు ట్రాన్స్ఫార్మర్లతోపాటు విద్యుత్ స్తంభాలు వైర్లు ఇతర అవసరమైన సామాగ్రి అవసరమైతే తెలియజేయాలని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని ఏ ఈ ప్రభాకర్ రెడ్డి కి సూచించారు.

## నులి పురుగును నులి మేద్దాం

**నంద్యాలఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** చిన్న పురుగే కదా అని నిర్లక్ష్యం చేస్తే చిన్న పెద్ద తేడా లేకుండా ప్రాణానికి చేటు చేస్తుంది తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యం పి




హెచ్ ఈ ఓ హుసేన్ రెడ్డి అన్నారు . మహానంది మండలం కేంద్రం తిమ్మాపురం మోడల్ స్కూల్ నందు నులి పురుగులు దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ మాత్రలు వేశం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నొలి పురుగులు పరిశుభ్రత పాటించకపోతే ఆహారంతో పాటు కడుపులోకి చేరి శరీరాన్ని నిస్సత్వకు గురిచేస్తుంది. ఒకటి నుంచి 18 ఏళ్ల మధ్య వయసు ఉన్న బాల బాలికలకు నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉంటుంది. దీన్ని కడుపులో నులి మేస్తేనే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ప్రభుత్వం కూడా ఏటా రెండుసార్లు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కళాశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో బాలబాలికల కు నులి పురుగుల నిర్మూలనకు అలెబండ జోల్ పిల్లలను మింగేస్తుంది జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చిన్నారులు విద్యార్థులు తో బిళ్ళలు మింగించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తల , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల మెరుగైన ఆరోగ్యం కోసం నులిపురుగుల

# నివారణ మాత్రలు తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** విద్యార్థులందరూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్



పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం నగరపాలకసంస్థ ఉన్నతపాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణదినం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల ఆవశ్యకతపై కలెక్టర్ వివరించారు. పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యల నివారణకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈ మాత్రలను విద్యార్థులకు అందించేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్వో సుజాత, డిఇవో బాలాజీరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, హెచ్ఎం శివరామప్రసాద్, స్థానిక వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** మండలం పరిధిలోని కాచనపల్లి గ్రామంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా కాచనపల్లి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఆంజనేయస్వామి ఆలయం ఉండడం వల్ల దుష్టశక్తులు ఇతర దుష్ప్రభావాలు తగలకుండా నిరంతరం ఆ గ్రామాన్ని ఆంజనేయస్వామి కాపాడతారాని అలాంటి మహిమ గలిగిన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషమన్నారు. ఆంజనేయ





స్వామి ఆలయ నిర్మాణంలో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,మాజీ సర్పంచ్ లు సమ్మయ్య, పాండు,కాంగ్రెస్ నాయకులు, కాచనపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించిన

# మండల స్థాయి అధికారులు

**సి.బెలగల్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో , మరియు డిపిఓ సెర్ప్ కర్నూల్ వారి జూమ్ కాన్ఫరెన్స్ లో ఇచ్చిన అదేశాల మేరకు ఎస్ డబ్ల్యూ పిసి



షేడ్ ఎక్కువ రిపేర్స్ ఉన్నట్టయితే ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లతో కలిసి తనిఖీ చేసి ఎంత మొత్తం కావలసి వస్తుందో పంచాయతీరాజ్ ఏఈ ,మండల ఇంజనీయరింగ్ వారితో ఎస్టిమేట్ వేసి పంపించాల్సిందిగా ఆదేశించిన మేరకు సి బేళగల్ ఎస్ డబ్ల్యూ పిసి షేడ్ ను మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్ , పంచాయతి సెక్రటరీ సునీల్ రాణి, ఇంజనీరింగ్ హాస్టల్ సర్పంచ్ ఎండి పాండురంగన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు ఆరోగ్య జాగ్రత్తలు ఎంతో అవసరం

**డిఐఓ నాగప్రసాద్, మండల వైద్యాధికారి అఫ్రోజ్ జహన్**

**చిప్పగిరి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** బాలికలు ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు పాటించాలని డి ఐ ఓ నాగ ప్రసాద్ మరియు మండల వైద్యాధికారిని డాక్టర్.అఫ్రోజ్ జహాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను డిఐఓ నాగప్రసాద్



ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం వైద్యశాలలోనీ రోగులను కలిసి డాక్టర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యశాల యొక్క రికార్డులను, మెడిసిన్ స్టోర్ ను పరిశీలించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా చిప్పగిరి లోని కేజీబీవీ పాఠశాల నందు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. బాలికలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిని తక్కువ అంచనా వేసి వదిలేయకుండా దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి, ఆరోగ్యంపై డాక్టర్ల వద్ద సలహా సూచనలను తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కేజీబీవీలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి,విమల,ఏఎన్ఎం సరల, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు

### విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ప్రధాని మోదీ పరీక్షా పే చర్చ కార్యక్రమం : జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** విద్యార్థులందరూ ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా పరీక్షలకు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి నిర్వహించిన పరీక్షా పే చర్చ-8వ ఎడిషన్ కార్యక్రమాన్ని వీడియో ప్రసారం చేయగా, స్థానిక ఈఎస్ఆర్ఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ సూచించిన విధంగా విద్యార్థులందరూ ఒత్తిడితో కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలన్నారు. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమం విద్యార్థుల్లో మరింత స్ఫూర్తి నింపుతుందన్నారు. విద్యార్థులు మానసికంగా, ధృడంగా ఉంటే ఫలితాలు కూడా అనుకూలంగా వుంటాయని చెప్పారు. మోదీ పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులందరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి



సంరక్షించాలన్నారు. తగిన ప్రణాళికను రూపొందించుకుని క్రమపద్ధతిలో విద్యనభ్యసించాలని, పరీక్షలను భయపడుతూ కాకుండా తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకుని రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ ఉద్బోధించారు. పదోతరగతి వరకు విద్యార్థులకు లక్ష్యాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండదన్న కలెక్టర్, చదువుపై దృష్టిసారిస్తే మంచి లక్ష్యాలు సాధించేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులందరూ పరీక్షాపే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోదీ సందేశంతో స్ఫూర్తి పొంది ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటినుంచే సంసిద్ధం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఇవో బాలాజీరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, హెచ్ఎం శివరామప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెత్త ఒకాయో ఎలక్ట్రికల్ వాహనం

**కంపెనీపై బాధితుడు చట్టపరంగా ముందుకు**

**విజయవాడ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** విజయవాడ లో శాంతారామ్ అనేన్యాయవాది 20/07/2023 తేదీన బ్యాటరీ 2 వీలర్ ఒకాయా మోడల్ ఎఫ్ టు ఎఫ్ ఏపీ 40 ఎఫ్ 9030 ఎం గ్రీన్ కలర్ గల వాహనం 1,లక్ష 7వేల రూపాయలకు కొనుగోలు చేశారు,




ఒకాయో ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసే సమయంలో షోరూం వారు బ్యాటరీ రెండు సంవత్సరాలు వారంటీ ఉందని, మా వాహనం అన్ని వాహనాల కంటే మెరుగైన సేవలు పొందుతారని, న్యాయవాది శాంతారామ్, ని నమ్మించి వాహనం కొనుగోలు చేయించిన ఒకాయో కంపెనీ ఎలక్ట్రికల్ షోరూమ్ యాజమాన్యం. వాహనం కొనుగోలు చేసిన తర్వాత బ్యాటరీ కంప్లైంట్ రాగానే షోరూం వారికి ఫిర్యాదు చేయగా వారు సరిగ్గా స్పందించలేదు, అప్పటికే న్యాయవాది ఆ వాహనంతో అనేక ఇబ్బందులు పడుతూ ఎన్నో రకాలుగా వాహనాలను రోడ్డుమీద నడిపించుకు తీసుకెళ్లటం తో కొంత అసహనాన్ని గురైన న్యాయవాది.ఇంతలో విజయవాడ స్వాతి రోడ్డు యమహా షోరూం పక్కన ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ షో రూమ్ అక్కడ నుండితొలగించారు,ఆ షోరూం గుంటూరులో పెట్టారని విజయవాడలో తీసివేశారని తెలుసుకొని, గుంటూరులో ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ షోరూమ్ బ్రాంచ్ లో 8520071781 వినయ్ కి ఫోన్ చేయగా, వారు బ్యాటరీ కంప్లైంట్ వచ్చిందని, నా వాహనం తో నేను ఇబ్బంది పడుతున్నానని నా వాహనం బ్యాటరీ చార్జింగ్ నిలవడంలేదనిశాంతారామ్,సమాచారం చేరవేగా, గుంటూరు షోరూం లో ఉన్న వినయ్, బ్యాటరీని విజయవాడ నుండి గుంటూరు లో ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ కి తీసుకువస్తే అక్కడనుండి న్యూఢిల్లీ కంపెనీ వారికి పంపుతామని మీకు ఎలాంటి సర్వీసు మేము అందించలేమని గుంటూరులో ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ వాహన షోరూం వారు చేతులెత్తేయడంతో, న్యాయవాది శాంతారామ్ చట్టపరంగా ముందుకు వెళ్లేందుకు ఒకాయో ఎలక్ట్రికల్ వాహన కంపెనీ వారికి లీగల్ గా నోటీసులు పంపినట్లు ప్రముఖ న్యాయవాది కే.అనంత బాబు,ఈ సందర్భంగా తెలియజేశారుపంపించారు.

## క్యాష్ కొట్టు పని పట్టు లంచాల మత్తులో

# కంచికచర్ల తాసిల్దార్ ఆఫీస్...!

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** కంచికచర్ల తాసిల్దార్ కార్యాలయం ఏసీబీ దాడులు మరవక ముందే మరొకపక్క అవినీతి తిమింగలం వీఆర్ఓ. తాసిల్దార్ ఆఫీస్ లో



వీఆర్ఓ గా పనిచేస్తున్న సయ్యద్ గౌస్,పరిటాల గ్రామపంచాయతీ పరిధిలో భర్తగా పేరు డాక్యుమెంట్ ఉండగా భార్యకు పూర్వ జీతం ఆస్తిగా చిత్రకరించి సర్టిఫికెట్ ఇచ్చిన వీఆర్ఓ గౌస్,బీసీ కాలనీలో ఉన్న ఆస్తి ఎస్సీలకు ఎలా పూర్వ జీతం ఎలా అవుతుంది అవన్నీ మీకు అనవసరం నీకు నేను సర్టిఫికెట్ ఇస్తాను అంటూ లంచాల మత్తులో వీఆర్వో గౌస్ నీకు స్థలం ఎక్కడిది ఎక్కడ ఉన్నది ముఖ్యం కాదు నాకు ముడుపులే ముఖ్యం నాకు అంటున్న వీఆర్ఓ సయ్యద్ గౌస్,వీఆర్ఓ పనితీరు ఇలా ఉండగా మరోక అవినీతి పంచాయతీ సెక్రెటరీ పరిటాల గ్రామపంచాయతీ పరిధిలో భర్త పేరు ఇంటి పన్ను వస్తుండగా భార్యకు నకిలీ ఇంటి పన్ను ఇచ్చినది ఎవరు నకిలీ ఇంటి పన్ను సృష్టించిన సృష్టి కర్తలు ఎవరు,దీనిలో గ్రామపంచాయతీ సెక్రెటరీ వాటా ఎంత బిల్ కలెక్టర్ వాటా ఎంత,పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని తన ఆస్తిని తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి తప్పుడు ఇంటి పనులు సృష్టించి రిజిస్టర్ చేయించిన అధికారులపై మండల జిల్లా అధికారులు చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే అంటున్న ఆస్తిని కోల్పోయిన బాధితుడు కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాలని బాధితుడు ఆవేదన..

## నాణ్యత ప్రమాణాలు లేని శీతలపానీలపై

# చర్యలు తీసుకోండి

**నెల్లూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** ప్రజల ఆరోగ్య భద్రత కొరకు నగరంలోని నాసిరకమైన శీతల పానీయాలు తినుబండారాలు నాణ్యత ప్రమాణాలు లేకుండా అధిక



ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు చేపట్టి నియంత్రించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ కి న్యాయవాది బహుజన ప్రజా సంఘం అధ్యక్షులు ఇడ్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేశారు. ఇడ్ల వెంకటరమణయ్య మాట్లాడుతూ నగరంలోని ఎటువంటి అనుమతులు లేకుండా శీతల పానీయాలు తినుబండారాలను నాసిరకంగా తయారు చేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని హానికరమైన రసాయనాలను నియంత్రించి పిల్లలు పెద్దలకు ఆరోగ్య భద్రత కల్పించి జిల్లా వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల ద్వారా తనిఖీలు చేపట్టి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాది ఆవుల భాను ప్రకాష్ మరియు బహుజన ప్రజా సంఘం నాయకులు కొవ్వూరు బాబూరావు మరియు హరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...

# జాతీయ నులిపురుగుల దినోత్సవం

**సి.బెళగల్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ నులిపురుగులు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారిణి ఎం రాణెమ్మ హాజరయ్యారు. పాఠశాల వి ద్యార్థులకు వైద్యుల ఆధ్వర్యంలో Albendozole మాత్రలు వేశారు,కడుపులో నులిపురుగులు వున్నయెడల క్లీన్ అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమములో మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి , మెడికల్ సూపర్వైజర్ పుష్పావతి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఏఎన్ఎంలు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

**జిల్లాలో రోజురోజుకు జనసేన పార్టీ బలోపేతం అవుతుంది**

**పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసేవారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం...ఎన్టీఆర్ జిల్లా జనసైనికులు వీరమహిళలకు ఆహ్వానం**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్**

విజయవాడ, గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్ నందు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నందు ఈ నెల ఫిబ్రవరి 16వ తేదీన ఎన్టీఆర్ జిల్లా జనసేన విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన విజయవాడలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ సమావేశానికి నియోజకవర్గ నుంచి భారీ ఎత్తున జనసైనికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 16 జరగనున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ మీటింగ్ గురించి ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. జిల్లా, మండల, గ్రామ, వార్డు నాయకులతో పాటు జనసేన అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లాలో



క్షేత్రస్థాయిలో గ్రామస్థాయిలో కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అధికారులతో ప్రజలతో మమేకమై జనసేన నేతలు గ్రామస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ం%విజయవాడ తూర్పు నియోజకవర్గం



జనసేన పార్టీ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి %ం% మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ,తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ శ్రీబాధిత శంకర్, వీర మహిళ మల్లెపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి యాడికి

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అంత్యక్రియలు

**యాడికి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు సోమవారం





అనాథ మృతదేహానికి అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివరాల మేరకు కొలిమిగుండ్ల మండలం పెద్దయంత్ర గ్రామంలో గంగమ్మ గుడి వద్ద గత 22 సంవత్సరాలుగా గుడ్డి పెద్దక్క అనే ఆమె యాచన చేస్తూ జీవిస్తుండేది. గత పది రోజులుగా ఆమె అనారోగ్యంగా ఉండడంతో చుట్టుపక్కల స్థానికులు పాలు మజ్జిగ అందజేస్తూ చూసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ఆమె సోమవారం రాత్రి మరణించడం జరిగింది. పెద్దయంత్ర సర్పంచ్ సిరియపు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేదుకాపుర ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి పెద్దయంత్ర గ్రామానికి వెళ్లి గుడ్డి పెద్దక్క అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమానికి వైకుంఠ రథం మానవతా స్వచ్ఛంద సంస్థ పేరుసోమలు వారు ఉచితంగా పంపించడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధృవ నారాయణ, ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు సాయివరపు నాగరాజు,కావలి సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో

# అంగరంగ వైభవంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**గుంతకల్లు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కసాపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని





సర్వాంగ సుందరుడు సృష్టి లయకారుడు ఆదిదేవుడు అయిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని మొదటి రోజు ఆలయంలో మొదటి వార్షికోత్సవంని పురస్కరించుకొని అత్యంత సుందరంగా రమణీయంగా కన్నుల పండుగగా పూల అలంకరణ విద్యుత్ కాంతులతో జరుగుతుందని తెలపడం నందిని సంతోషిస్తూ తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు ఆలయ ధర్మకర్త స్వగృహం నుండి స్వామి అమ్మవార్లకు నూతన వస్త్ర సమర్పణలు పూర్ణకుంభ సమ్మేళనం సన్నాయి వాయిద్యాలతో దేవాలయమునకు విచ్చేసి విశేష పూజ కార్యక్రమాలు ప్రారంభించబడినది. విశ్వేక్షణ ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం అనంతరం అగ్ని ప్రతిష్ఠ విశేష మూల మంత్ర హవనం దాన్యాధివాసం జరిగినవి.12-02-25 శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహా సుదర్శన హోమం మ.4:00 గం లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం గరుడ వాహన సేవలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగును. కావున భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త కోరుచున్నామని తెలిపారు.

## అధికంగా వసూలు చేస్తున్న

# స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోండి

**హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ బి.తిరుమలరెడ్డి**

**గుంతకల్లు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా ధరల పట్టిక కంటే ఎక్కువగా వసూలు చేస్తున్న సాయి మిత్ర సిటీ స్కాన్ డయాగ్నస్టిక్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ బి తిరుమలరెడ్డి కోరారు. గుంతకల్ పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ రమాదేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



గుంతకల్లు పట్టణానికి చెందిన రంగారెడ్డి అనే వ్యక్తి వాళ్ళ నాన్న కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో డాక్టర్ మహేష్ దగ్గరకి వైద్యం కోసం తీసుకెళ్లినట్లు తెలిపారు. సదరు వైద్యుడు సిటీ స్కాన్ చేయించుకొని రావాలని గుంతకల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి సాయి మిత్ర స్కానింగ్ సెంటర్ కు పంపించాడు. అక్కడ పనిచేసే వ్యక్తులు స్కానింగ్ కు 3,500/- రూ అవుతుందని చెప్పడంతో ధరల పట్టికలో కేవలం 3,000/- రూ మాత్రమే ఉండగ మీరు ఎందుకు అధికంగా వసూలు చేస్తారని బాధిత వ్యక్తి ప్రశ్నించినట్లు చెప్పారు. దాంతో అక్కడ సిబ్బంది మేము చెప్పిన అమౌంట్ ఇవ్వాలంటూ లేకపోతే మీకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు. కావున నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వసూలు చేయడమే కాకుండా స్కానింగ్ కోసం వెళ్లిన వ్యక్తులపై దురుసుగా ప్రవర్తించడం ఎంత వరకు న్యాయమని ఇలాంటి స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మునుముందు పునరావృతం కాకుండా చూడాలని తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో బాధితుడు రంగారెడ్డి పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**:తారక్ చేయూత ట్రస్ట్**

**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** ధర్మవరం పట్టణం 22వ వార్డు సిద్ధయ్య గుట్ట లో చంద్రశేఖర్ అనే అతను మరణించాడు తండ్రి లేడు అమ్మ రామలక్ష్మి కూలీనాలి చేసుకొని కుటుంబాన్ని నెట్టుకొస్తుంది ఉన్న కొడుకు మరణించాడు అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బంది పడుతున్న విషయం మా తారక్ చేయూత ట్రస్ట్ దృష్టికి వచ్చింది ఈ విషయం ధర్మవరం తెలుగుదేశం పార్టీ నాయకులు అందరి వాడు సంద రాఘవ కి విషయం తెలియజేయగా రాఘవ అన్నగారు



వెంటనే స్పందించి చంద్రశేఖర్ అంత్యక్రియలకు 8000వేల రూపాయలు మా తారక్ చేయూత ట్రస్ట్ కి అందజేయగా ట్రస్ట్ సభ్యులు రామలక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజినేయులు,వైస్ ప్రెసిడెంట్ వెంకీ,సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ ముత్యాలు,ప్రధాన కార్యదర్శి తూకరం తదితరులు పాల్గొన్నారు.

## మేస్త్రి దొడ్డప్ప ను విశిష్ట సేవ పురస్కారం తో సత్కరించిన

# సుబ్రమణ్య స్వామి ఆలయ నిర్వాహకులు

**గుంతకల్లు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** మద్దికెర గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ నిర్వాహకులు ఎస్.విజయ ప్రసాద్ యాదవ్ నిర్వహించిన కార్యక్రమంలో గుంతకల్లు పట్టణానికి చెందిన మేస్త్రి దొడ్డప్ప ని ఆలయ



నిర్వాహకులు ఘనంగా సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మద్దికెర ఎమ్మార్వో హుస్సేన్ సాహెబ్ ,ఎంపీడీవో కొండయ్య మాట్లాడుతూ దొడ్డప్ప సేవలను కొనియాడారు. ఆయన ఒక మేస్త్రిగా ఉంటూనే తన సంపాదనలో వచ్చిన దానిని పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో కొనసాగడం అభినందనీయం అన్నారు అనంతరం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్, ఆపద్బాంధవ ట్రస్ట్ నిర్వాహకులు బొక్కా సునీల్ వివిధ రంగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మా ఊరికి నీటి సమస్య లేకుండా కాపాడండి : సిపిఐ

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నిర్వహించారు. అనంతరం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి విన పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ దండువారిపల్లి గ్రామంలో గత 25 సంవత్సరాల నుండి నీటి సమస్య ఉందని గతంలో బోర్లు వేసిన కూడా నీరు పడలేదు గ్రామంలో రైతులు వ్యవసాయం చేయడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి విద్యార్థులు రోజుల్లో ఒక్క పూట స్నానం చేయడం కష్టంగా ఉందని వాపోయారు ప్రభుత్వాలు మారుతున్న నీటి సమస్య మాత్రం మారడం లేదు గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి చిక్క వడియారు చెరువు నుండి లేదా హెచ్ ఎల్ సి కెనాల్ దగ్గర నుండి ఫిల్టర్ చేసి పైప్ లైన్ ద్వారా నీటిని అందించాలని కోరారు అలాగే అంగన్వాడి కేంద్రంలో



మౌలిక సదుపాయాలు కాలనీలో ఏర్పాట్లు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి ,మండల కార్యదర్శి మల్లిస్వామి, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ ,కౌలు రైతుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.రాము ,వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి. హరికృష్ణ, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు బండారు రామాంజినేయులు ,సహాయక కార్యదర్శి చిన్నా తిరుపతయ్య ,శ్రీనివాసులు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాముడు, దండువారిపల్లి భాస్కర్, మరియు మండల కార్యవర్గ సభ్యులుపెద్ద తిరుపతయ్య కర్ర ,మహిళా నాయకులు అరుణమ్మ ,నరేంద్ర , సర్దం వెంకటేష్ ,దండువారిపల్లి తలారి ఆంజనప్ప ,దండువారిపల్లి తిరుపతయ్య,భాస్కర్, కృష్ణమూర్తి ,మహేష్ ,నాగేంద్ర ప్రసాద్ ,పెయింటర్ భాష తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 11 ఫిబ్రవరి, 2025

### మహి కిషోర్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం
# ఘనంగా నిర్వహణ

- ముఖ్య అతిథుల ప్రశంసలు

**నంద్యాల ఫిబ్రవరి 10సూర్య న్యూస్** పట్టణంలోని దేవ నగర్ నందు గల మహి కిషోర్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరిగినది దీనికి ముఖ్య అతిథులుగా కుమారి



మంద జావళి ఆల్ఫ్వాన్స్ IAS అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గారు, ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు బుల్లా రాజారావు అమరావతి, ధోని ఆల్ ఫ్రైడ్ తహసిల్దార్ ,డాక్టర్ డి క్రాంతి చైతన్య MBBS,MD.,DM(SVIMS) కార్డియాలిస్ట్ , డాక్టర్ డి.సంజీవ్ MBBS.,MS , బాయి కాటి ప్రహ్లాద రెడ్ క్యాప్ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహికిషోర్ ఫౌండేషన్ చైర్మన్ మహేశ్వరమ్మ గత కొన్ని సంవత్సరాలుగా సమాజంలో తన వంతు బాధ్యతగా అక్షరం ఆసరా ఆదరణ అనే కార్యాచరణ లతో ముందుకు వెళుతున్నారు ఇలాంటి వాళ్లు సమాజానికి అవసరమని కుమారి మంద జావలి అల్ఫోన్సా తెలిపారు. బుల్లా రాజారావు మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు అందరూ అక్షరం భోజనాలు పంపిణీ చేయడం, ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్లడం హర్షనీయమని వీరికి తమ సహాయ సహకారాలు ఉంటాయని సభాపూర్వకంగా తెలిపారు. తహసిల్దార్ ధోని ఆల్ ఫ్రైడ్ మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొనడం చాలా ఆనందదాయకమని వారికి శుభాశీస్సులు తెలిపారు. బాయి కాటి ప్రహ్లాద మాట్లాడుతూ పిల్లలకు చదువు, అవసరంతో ఉన్నవారికి సహాయం చేస్తున్న మహికిషర్ ఫౌండేషన్ చైర్మన్ కు సహాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇలాంటివారు సమాజంలో వారి వంతు బాధ్యతలను నిర్వహించడం అని హర్షణీయమని వీరికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ మహేశ్వరమ్మ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఇవ్వటం వల్ల మంచి సమాజం ఏర్పడుతుందని పెద్దలకు అండగా ఉండటంవల్ల వారి మనసుకు స్వాలంబన అందుతుందని, ఇలాంటి అవకాశాలకు తోడుగా ఉన్నటువంటి సపోర్టర్స్ కి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు. సాంస్కృత కార్యక్రమం నిర్వహించినటువంటి పిల్లలకు బహుమతులను అందజేయడం జరిగినది.

### గడ్డం రాజగోపాల్ యాదవ్ మరణం
# తీరనిలోటు :పరిటాల శ్రీరామ్




**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలానికి చెందిన సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ యాదవ్ గారు నేడు అకస్మాత్తుగా మృతి చెందగా నేడు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ధైర్యంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలియజేసిన ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తెలియజేశారు.

### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో
# విజిలెన్స్ దాడులు

**సుమారు ఎనిమిది లక్షలు జరిమానా**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** కంచికచర్ల మండలంలో విద్యుత్ వినియోగదారులు గృహాలు,వాణిజ్య సముదాయాల పై విద్యుత్ శాఖ విజిలెన్సు




అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ విద్యుత్ తనికి లో విజిలెన్స్ బి. విజయ కృష్ణ ,ఈఈవిజయ కుమారి ఆధ్వర్యంలో అధికారులు 42 బృందాలుగా ఏర్పడి 2542 గృహ సర్వీసులు, 450 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేసినారు. వాటిలో 324 సర్వీసు లకు అదనపులోడు 414 KW మొత్తానికి Rs 8,28,000/- విధించడం జరిగింది. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే ఈ క్రింది.9440812362.9440812363, 8331014951 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరినారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో విజయవాడ రూరల్ ఈఈ శ్రీ ఎం. వసంతరావు , ఇబ్రహీంపట్నం డిఈఈ కె.వై.కొండలరావు, కంచికచర్ల ఏఈ. బి. దిబ్బయ్య మరియు విజయవాడ రూరల్ డివిజన్ పరిధిలోని డిఈఈలు, ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణా చర్యల మీద కొన్ని సూచనలు తెలియపరిచినారు,ఈ సూచనలు అన్నియు వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదాలు అరికట్టాలని అధికారులు కోరారు.

# కర్లపాటి ట్రస్ట్ సేవలు అభినందనీయం

**జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి నాళ్ళ సత్యంబాబు**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ళ సత్యంబాబు



అన్నారు. ఆయన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక సేవా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు సమాజంలోని పలు వర్గాలకు ఇతోధికంగా సేవలందిస్తున్న ట్రస్ట్ చైర్మన్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావును కొనియాడారు. నిరుపేదలైన ఆర్యవైశ్యులకు అవసరమైన సేవలు అందించాలని కర్లపాటికి సూచించారు. అనంతరం పలువురు నిరుపేదలకు నిత్యావసర సరుకుల నిమిత్తం 3000 రూపాయలను అందజేశారు. అనంతరం కర్లపాటి మాట్లాడుతూ తమకున్న ఆర్థిక వనరుల మేరకు సేవలు కొనసాగుతాయని తెలిపారు. కాక ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, పలు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులను గెలిపించండి

**కుక్కునూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** ఫిబ్రవరి 27వ తేదీన జరిగే గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విరరాఘవులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కమల్ కుమార్,సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ప్రజా సంఘాలు సంయుక్త సమావేశం సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ..నేడు పాలకుల వైఖరి వల్ల ప్రజల జీవితాలు కష్టాల పాలవు తున్నాయి. ఉపాధి దొరకడమే గగనమైపోతున్నది. చదువుకున్న యువత సైతం చాలీచాలని జీతాలకు పనిచేస్తున్నారు. జీవన భద్రత లేనేలేదు. ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలే ఆధారంగా బ్రతకవలసి వస్తున్నది. పాలకులు మాత్రం కార్పొరేట్ శక్తుల ప్రాపకం కోసం ప్రజల జీవితాలను పణం పెట్టి వారికి అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ప్రశ్నించే గొంతుకల నోరునొక్కే పని చేస్తున్నారు. పాలకుల విధానాలను ప్రశ్నించేందుకు సరైన వేదికలు చట్ట సభలే. ఆ చట్ట సభల్లో ప్రజల సమస్యలు లేవనెత్తి పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేసే వారినే మనం గెలిపించుకోవాలని అన్నారు. 2007 నుండి మన ప్రాంతంలో రాజకీయ పార్టీల ప్రాపకంతో



ఎమ్మెల్సీలుగా గెలిచినవారు స్వలాభం కోసమే ప్రాకులాడారు తప్ప కనీసం వారిని నమ్ముకున్న వర్గానికైనా న్యాయం చేసింది లేదు. ధన బలంతో గెలిచిన వాళ్లు వారి ఆస్తులు, సంస్థల పెంపుకోసమే పనిచేసారు తప్ప మన కోసం చేసింది ఏమి లేదని ,మనందరి తరపున ఎవరైనా నికరంగా నిలబడ్డారంటే అది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని, సమస్యలపై శాసనమండలిలో గళమెత్తిందీ వారే. మన పోరాటాలకు అండగా నిలబడిందీ వారే. మన కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నదీ వారే అని అన్నారు. 2025 ఫిబ్రవరి 27న జరుగనున్న ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేయు చున్నాను. దిడ్ల విరరాఘవుల అభ్యర్థిత్వాన్ని పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపరుస్తున్నాయి. కావున, డి.వి.రాఘవులుకి ప్రథమ ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించగలరని, శాసన మండలిలో మన గొంతుకవుతారు అని, ప్రజలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తారు అని, గ్రాడ్యుయేషన్ ఓటు ఉన్న ప్రతిఒక్కరు రాఘవులుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి అని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బానారి బాలక్రిష్ణ, సిఐటియు మండల ఉపాధ్యక్షులు షేక్ వలిపాషా,సహాయ కార్యదర్శి కాకర్ల శ్రీను, యుటిఎఫ్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు కాసిం బి తదితరులు పాల్గొన్నారు.

### కె హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...
# ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ

**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** పట్టణంలోని కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. గోపాల్ నాయక్ అధ్వర్యంలో,



కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.చిట్టెమ్మ అధ్యక్షతన "ఆల్బెండ జోల్" మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. డా. ఎస్. చిట్టెమ్మ మాట్లాడుతు జాతీయ నులి పురుగుల నివారణను మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యవంతమైన 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ నెల 10-02-2025 నుండి 17-02-2025 వరకు వారోత్సవాలు ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తున్నారు. కావున అందరు సక్రమంగా సద్వినియోగి%శీ%చుకొని ప్రతి ఒక్కరు ఈ మాత్రలు ను వాడాలని, తమకుటుంబ సభ్యులను అందజేయాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డా. ఎఎస్ షమీవుల్లా, డాక్టర్ ఎస్. పావని,డా. బి. త్రివేణి, ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి, యం. పుష్పావతి, యం సరస్వతి, బి. ఆనంద్, మీనా మరియు ధనుంజయులు తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నట్లుగా కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. చిట్టెమ్మ. ఒక ప్రకటన లో తెలిపారు.

### గడ్డం రాజగోపాల్ యాదవ్ అకాల మరణంపై
# హరీష్ బాబు తీవ్ర విచారం వ్యక్తం

**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** సామాజికవేత్త బీజేపీ నాయకులు రాజగోపాల్ యాదవ్ అకాల మరణం అత్యంత బాధాకరమని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరిష్



బాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.గడ్డం రాజగోపాల్ యాదవ్ ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసిన గొప్ప వ్యక్తి వారి మరణం అనిహితమైన లోటు భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని, కుటుంబసభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తున్నాను అని హరీష్ బాబు అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాజగోపాల్ యాదవ్ సేవలను స్మరించుకున్నారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి సారించండి

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి విధులు నిర్వహించండి**

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 దరఖాస్తులు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను





ఆదేశించారు. సోమవారం సుం డిపెంట ఐటిడిఎ కార్యాల యంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలు, చెంచు గిరిజనుల నుండి వినతులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శివప్రసాద్, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి సానుకూల దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. మండల స్థాయి అధికారులు సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రతి పారామీటర్ లో గ్రామస్థాయి అధికారులతో పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న పింఛన్ల పంపిణీ, రీ సర్వే, మ్యుటేషన్ దరఖాస్తుల క్లియరెన్స్ తదితర అన్ని పనులు ఆర్టిజిఎస్ ద్వారా ప్రభుత్వం పరిశీలిస్తోందని... అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సూచనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులు, రీ సర్వే ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆషామాషీగా క్లియర్ చేస్తే ఒప్పుకునేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా 1500 మంది ఉద్యోగులు ఎంప్లాయిస్ హెూల్డ్ డేటాలో తక్షణమే నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా పనులు ప్రారంభించి పెండింగ్ లో ఉన్న రహదారి గుంతలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణాలకు అవసరమైన భూములు గుర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అసంఘటిత కార్మికులను ఈ - శ్రామ్ పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియను సంబందించిన అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

### రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొన్న భూములను
# ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి

**అక్రమ రియల్ ఎస్టేట్ స్థలాలను పేదలకు ఇళ్ళ స్థలాలకు ఇవ్వాలి... దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి**

**కావలి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించుకొన్న భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని పేదల ఇళ్ళ స్థలాలకు ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియచేసి ఆర్డిఓకి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కావలి పరిసర ప్రాంతాలలో భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారంచేసే వారు ఎక్కువుగా సిజెఎఫ్ భూములు, మేత పోరంబోకు, గుంటలు, గట్లు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొంటున్నారని తెలిపారు. తద్వారా కోట్లు గడిస్తున్నారని తెలిపారు. వీరేమి దాన కర్ణులు కారని తెలిపారు. మహేంద్ర రియల్ ఎస్టేట్ మహేంద్ర పదిమందికి అన్నదానం చేసారని తెలిపారు. ఆక్రమించిన భూముల్లో ప్రభుత్వ సర్వే ప్రకారం కేశవనాయుడు భూముల్లో 60 ఎకరాలు ఉందని తెలిపారు. కాబట్టి భూములు స్వాధీనం చేసుకొని ఇళ్ళ స్థలాలకు




పేదలకు ఇవ్వాలని తెలిపారు. టిడిపి నాయకులు కొందరు లోపాయికారి ఒప్పందాలు చేసుకొన్నారని తెలిపారు. బోగోలు మండలంలోని తిప్పదగ్గర ఇదే ప్రకారం కొందరు చెరువులను ఆక్రమించుకొన్నారని తెలిపారు. రియల్ ఎస్టేట్ భూములపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా ఉందని తెలిపారు. రైతు వారి పట్ట సర్వే నెంబర్ తీసుకొని ఆ భూమి మొత్తం 50 ఎకరాలకు వర్తింప చేసి ప్రభుత్వ భూమి కూడా కలుపుకొని నాయ కుల ఆశీస్సులు తీసుకొని అమ్ముకొన్నా రని తెలిపారు. కావలి ప్రాంతంలో ఆక్రమిం చుకొన్న 150 ఎకరాలు1000మందికి 15 అంకణాలు చొప్పున ఇళ్ళ స్థలాలు వస్తాయని తెలిపారు. ఉదారంగా ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఆర్డిఓ విచారించి ప్రభుత్వ భూములు ఉంటే సహించమని ఎమ్మెల్యే దీనిపై కఠినంగా ఉన్నారని తప్ప కుండా భూములను స్వాధీనం చేసుకొం టామని అన్నారు. ఈధర్నాలో జరుగుమల్లి విజయరత్నం, కత్తి ప్రభాకర్, చలంచర్ల లక్ష్మయ్య, పి శ్రీనివాసులు, భాస్కర్, అనేకమంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని సోమవారం ఎమ్మార్వో కార్యాలయం నందు మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





నిర్వహించారు . ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , ఆర్డిఓ కేశవ నాయుడు ,ఎమ్మార్వో పుణ్యవతి, ఎంపీడీవో సల్మాన్ రాజ్, పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్లే ఎక్కడికెక్కడ సమస్యలు పేరుకుపోయాయని అదేవిధంగా దళితుల భూములను ఆక్రమించు కోవడం స్మశాన వాటి స్థలంలో వంకల రహదారుల్లో కబ్జామ్ చేశారని అన్నారు పార్టీలక తీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు . మొత్తం 430 అర్జీలు అందాయని అధికారులు చెప్పారు వాటిలో కొన్ని లాగా మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని అర్జీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ భవనం నిర్మించి తీరుతాం అన్నారు గత ప్రభుత్వంలో ప్రజలు ఎమ్మెల్యేను నేరుగా కలవలేకపోయామని కాని ఇప్పుడు ప్రజలే వచ్చి వారి సమస్యలు నేరుగా తెలియజేస్తున్నామని కూటమి నాయకుల మీద చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అలాగే వచ్చిన అర్జులపై అధికారులు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపుల శ్రీరామ్ రెడ్డి , ఎంపీపీ దాసరి సునీత, రవీంద్ర , ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, కేసన్న, ఓబులపతి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక రవాణాపై పట్టుకున్న

# టాస్క్ ఫోర్స్ అధికారులు

### లారీని సీజ్ చేసి సీతానగరం పోలీస్ స్టేషన్ కి తరలింపు

**తూర్పుగోదావరి/ సీతానగరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** వంగలపూడి ఇసుక ర్యాంపు 1 నుంచి సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను సీజ్ చేసి సీతానగరం పోలీస్ స్టేషన్ కి






తరలించారు. కొంతకాలంగా వంగలపూడి ఇసుక ర్యాంప్ 1%ఒ%2లో ఏ విధమైన బిల్లులు లేకుండా నిర్దేశించిన ధర కన్నా మూడు రెట్లు అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని బాధి తులు బహిరంగంగానే చెబుతు న్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ అధిక ధరలకు ఇసుక విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ కలెక్టర్ మాటను పక్కనపెట్టి అధిక ధరలకు భారి స్థాయిలో అక్రమ ఇసుక ను తరలిస్తున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులోకి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. స్థానిక ప్రజలు సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం ఇసుక ర్యాంపుల పై దాడి చేసి, ఒక లారీని సీజ్ చేసి, సీతానగరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రసాద్ వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఈ విధమైన అక్రమ రవాణా ఇసుకపై తమకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సైబర్ నేరాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### ఎస్సై మధుసూదన్

**ప్యాపిలి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై మధుసూదన్ అన్నారు. సోమవారం కే జీ బి వి బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలలను సందర్శించారు. అనంతరం ఎస్పి, డిఎస్పీ, సీఐ ఆదేశాల



మేరకు విద్యార్థులకు సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించి మన దగ్గర డబ్బులు లాక్కుంటారు. అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువత అనేక రుగ్మతలుకొని తెచ్చుకుంటున్నారని, అలాగే అర్హత లేకుండా యువత ద్విచక్ర వాహనాలు వాడడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,మాదక ద్రవ్యాలు వాడకం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**డోన్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చిన్న మల్కాపురంప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ చెన్నకేశవులు ఉడుములపాడు కేజీబీవీ కళాశాల మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలందు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ముఖ్యంగా నులిపురు గుల సంక్రమణ మట్టి ద్వారా, చేతులు సరిగ్గా కడుక్కోకపోవడం వల్ల, పాదరక్షలు ధరించకపోవడం వల్ల ఎక్కువగా వ్యాపిస్తుందని, వ్యాధి పైన సరైన అవగాహన కలిగి నివారణ చర్యలు తీసుకుంటూ ఏడాదికి రెండుసార్లు అనగా ప్రతి సంవత్సరము ఫిబ్రవరి మరియు ఆగస్టు నెలలలో నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్రలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే చేతిలపరిశుభ్రత గురించి,






విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. నులిపురుగులు సోకిన పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, కడుపునొప్పి ,బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉంటాయని తెలిపారు. పీహెచ్సీ పరిధిలో 12 మంది ఏఎన్ఎంలు ,పదిమంది సిహెచ్ఓలు ,29 మంది ఆశా కార్యకర్తలు, 35 మంది అంగన్వాడి కార్యకర్తలు మరియు సూపర్వైజర్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

### రైతుకు మంచి చేసే ప్రభుత్వమే

# కూటమి ప్రభుత్వం

**పామిడి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** రైతుల కోసం ఎల్లప్పుడూ పనిచేసే ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే కూటమి ప్రభుత్వమేనని ఎన్నోసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా సందర్భాల్లో తెలియజేశారు. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి మండలం ఖాదరపేట గ్రామంలో సోమవారం రైతు భరోసా కేంద్రం నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం ఉపయోగం లేకుండా కేవలం సమయాన్నత వృధా చేసి మేము రైతుల కోసం చేశామని పగడ్బాలు పలుకుతున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉపయోగపడే డ్రిప్స్ ఎరువులు సబ్సిడీ ద్వారా ఇవ్వడమే గాక కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా అందరికీ మంచి జరగాలంటే కూటం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల అగ్రికల్చర్ అధికారి లీనా వసుంధర, వైస్ ఎంపీపీ కాయల మహేష్,ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ,బొమ్మ మోహన్, కరూర్ శివశంకర్, సోమనాథ్ రెడ్డి,రామాంజనేయులు, నక్క హరి, రాజు,నగేష్,రఘునాథ్ రెడ్డి,ఫక్రుద్దీన్, భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గృహప్రవేశంలో పాల్గొన్న

# రాజకీయ నాయకులు

### ఆలూరు ఎమ్మెల్యే అల్లుడు గృహప్రవేశంలో వైసిపి,టిడిపి నేతలు

**ఏపీ స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** గుంతకల్లు పట్టణంలో ఆలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అల్లుడు నూతన గృహప్రవేశం లో వైసిపి, టీడీపి రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నూతన గృహప్రవేశానికి ఆలూరు నియో జకవర్గం లోని ఆరు మండలాల నుండి వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ లో వివిధ హోదాలోని నాయకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు. టిడిపి నుండి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యేలు సాయినాథ్ గౌడ్ , గాది లింగప్ప, కుమారులు పవన్ గౌడ్, చిన్నబాబు తో పాటు, ఆలూరు సీనియర్ రాజకీయ నేత వైకుంఠం మల్లికార్జున చౌదరి, చిప్పగిరి, ఆలూరు, మాజీ, ఎంపీపీలు భీమ లింగప్ప చౌదరి,





దేవేంద్రప్ప, తో పాటు తదితర నాయకులు హాజరయ్యారు. అదేవిధంగా పలు నాయకులు ఎమ్మెల్యే వీరుపాక్షి ని కలిశారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ లో జరగబోయే రాజకీయ పరిణామాలపై రాజకీయ వేడి పెరిగే విధంగా ఉందని విశ్లేషకమైన చర్చలు కొనసాగినట్లు అఖిలపక్ష పార్టీల కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# ముఖంపై యాసిడ్ పోస్తా..!

### ప్రముఖ ఛానల్ ఒరిజినల్ రిపోర్టర్ ని..!

### నేను అడిగినంత ఇచ్చుకోకపోతే టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు..!

### బాధిత మహిళల ఫిర్యాదు పై కోరాడ శేషు పై కేసు నమోదు

**విజయవాడ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** కొండమీద.సుమారుగా కింద నుండి 100 మెట్లు పైన స్థలంలో ఓ మహిళ ఎంతో కష్టపడి 57 గజాల్లో ప్లాన్ పెట్టుకుని ఇంటి నీ



నిర్మించుకుంటున్న సందర్భంలో, ఆ ఇంటి నిర్మాణం చేపట్టకూడదని టీవీ9 ఒరిజినల్ రిపోర్టర్ ని అంటూ నాకు డబ్బులు ఇవ్వాలంటూ కోరాడ శేషు అనే వ్యక్తి ఆ మహిళని బెదిరించాడు. ఆ మహిళ కట్టుకుంటున్న ఇంటి పై స్పందన లో విఎంసి అధికారులకు ఫిర్యాదులు చేసిన కోరాడ శేషు అనే టీవీ9 రిపోర్టర్, అంతటి తో ఆగకుండా విజయవాడ పశ్చిమ తాసిల్దార్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశాడు. ఇదేమిటని ప్రశ్నించిన మహిళ పై కోరాడ శేషు ఆ మహిళను లేపేస్తానంటూ, చంపేస్తానంటూ మొఖంపై యాసిడ్ పోస్తాను అంటూ,కోరాడ శేషు అతని భార్య దాడి చేయగా బాధిత మహిళ కొత్తపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా ఎఫ్ ఐ ఆర్62/2025 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొత్తపేట పోలీసులు.

### అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇంటిపట్టాలను

# మంజూరు చేయాలి:సిపిఐ నాయకులు

**డోన్ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** డోన్ పట్టణంలోని అర్హత కలిగిన ప్రతి పేదవానికి ప్రభుత్వం తరపున తక్షణం ఇంటి పట్టాను మంజూరు చేయాలని డోన్ మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సిపిఐ నాయకులు కే. రామాంజనేయులు, ఎన్ రంగనా యుడు, పి సుంకయ్యల ఆధ్వర్యంలో మహిళలతో ర్యాలీగా వెళ్లి ఇంటి స్థలంకి సంబంధించిన ఆర్జీలను ఎమ్మార్వో






తంగామనికి అందజేసారు. ఈ సంద ర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అర్హత కలిగిన ప్రతి పేదవానికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలాన్ని మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను తక్షణం మంజూరయ్యేలా చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దాదాపుగా 20 లక్షల మంది అర్హత కలిగిన పేద మహిళలు ఆర్జీలు ఎమ్మార్వోలకు అందించడం జరిగిందని అందులో భాగంగా నేడు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు డోన్ మండలానికి చెందిన మహిళలతో ఎమ్మార్వో కు ఇంటి స్థలానికి సంబంధించిన అర్జీలను ఇవ్వడం జరిగిందని డోన్ మండలంలోని ప్రతి పేదవానికి ఇంటి స్థలాలు మంజూరయ్యేలా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తక్షణం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోటారాముడు, నారాయణ, అబ్బాస్, రామ్మోహన్, ఇతర సిపిఐ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

### కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ కి

# తరలి వెళ్ళని అభిమానులు



**కొవ్వూరు ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** తూర్పు పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషను సోమవారం నాడు ఏలూరు జిల్లా ఏలూరు కలెక్టరేట్ కార్యక్రమంలో నామినేషన్ వేయటానికి పార్టీ ఏర్పాట్లు చేసింది ఈ సందర్భంగా పార్టీ పిలుపుమేరకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కొవ్వూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అభిమానులు కూటమి సభ్యులు భారీగాఏలూరు తరలి వెళ్ళారు .

# మహి కిషోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నంద్యాల ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** మహి కిషోర్ ఫౌండేషన్ వారి 6వ వార్షికోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ యొక్క ముఖ్య సిద్ధాంతాలు అక్షరం, ఆసరా ,ఆదరణ వీటిలో అక్షరానికి సంబంధించి సపోర్ట్ గా ఉన్నటువంటి ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు. డబ్బు ఎలాగైనా సంపాదించు కోవచ్చు చదువు ద్వారా సంస్కారాన్ని మర్యాదను పొందవచ్చని దానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవలు వెలకట్టలేనివని చైర్మన్ మహేశ్వరమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశసంధ్య,వైభవ్,హుస్సేన్ భాష,చెన్నయ్య, భాస్కర్ షణ్ముఖం పాల్గొన్నారు. సమాజానికి దారి చూపే ఉపాధ్యాయులులను గౌరవించుకోవడం వారి అదృష్టమని మహేశ్వరమ్మ తెలిపారు.



సూర్య



## వివిధ 6ఎ కేసులలో సీజ్ చేయబడిన
# 47.274 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్

**బహిరంగ వేలం ఫిబ్రవరి 14 న ఉదయం 11 గంటలు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** వివిధ 6ఎ కేసులలో సీజ్ చేయబడిన 47.274 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని



గోపాలపురం యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగిందన్నారు. 16 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని శ్రీవేంకటేశ్వర రైస్ మిల్లు, లో దేవరపల్లి విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కంటికి రూ.20/- చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 11.00 గంటలకు గోపాలపురం ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద , మ.1.00 గంటకు శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు, దేవరపల్లి లో మ 1.00 గంటకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5,000/- ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుందన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తెలిపారు.

## రైతులను దగా చేస్తున్న
# పవన సోలార్ విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు

**హొళగుంద ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని పలు మండలాలలో రైతులను సోలార్ పవన విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు రైతులను తీవ్రంగా



మోసం చేస్తున్నాయని మాల మహానాడు తాలుకా నాయకులు హెబ్బటం వన్నూరప్ప, పెద్ద గోనెహాలు వెంకట్రాముడు కంపెనీలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ పవన విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు రైతుల నుండి వారి భూములను తక్కువ ధరకు లాబీయింగ్ తో తీసుకొని వారిని నిలువునా నట్టేట ముంచుతున్నారు.ఇదే రీతిలో ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం అదే రైతుల నుండి 1 ఇస్టు 3 ధరకి తీసుకుంటుంటే సోలార్ పవన కంపెనీలు మాత్రం వారి భూములను రిజిస్టర్ చేయించుకొని చౌక ధరలకు తీసుకొని దోచేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా సోలార్ పవన విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు రైతులకు ఎకరాకు 12 లక్షల నుండి 15 లక్షల వరకు పరిహారాన్ని అందజేయాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శిని అభినందించిన
# ఆలయ ధర్మకర్తలు

**సిద్దేశ్వర స్వామి జాతరలో పంచాయతీ సిబ్బంది సేవలు భేష్**


**హొళగుంద ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలకు సంబంధించి పారిశుద్ధ్య, వీధిలైట్లు తదితర ఏర్పాట్లపై గ్రామపంచాయతీ సిబ్బంది మరియు సర్పంచ్ సేవలు కొనియాడ తగ్గవని అందులోనూ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్



ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ తనయుడు సిద్దార్థ్ తదితరులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన కార్యదర్శి రాజశేఖర్ తన సిబ్బందితో వారం రోజుల పాటు జరిగిన సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో వీధిలైట్లు, పారిశుద్ధ్య, లంక దహన పరిసర ప్రాంతంలో తగిన ఏర్పాట్లు చేయడంతో మా వంతుగా సత్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా రథోత్సవ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి సహాయ సహకారాలు ఎస్సై బాల నరసింహులు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలియజేస్తూ రథోత్సవ ఉత్సవాలు దిగ్విజయం చేసిన గ్రామ పెద్దలకు, ఆశేష ప్రజానీకానికి, ప్రతి అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణుకా రాధ్య, మరే గౌడ, రవికాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది వీరభద్ర, మాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లానూరు లో ఆసుపత్రి ప్రారంభోత్సవం లో పాల్గొన్న
# ఎ పి యస్ ఆర్టీసి వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం

**కుప్పం , ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** కుప్పం మండల పరిధిలోని మల్లనూరు గ్రామంలో సోమవారం ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్



సోమవారం పాల్గొన్నారు. టీడీపీ కుప్పం మండల క్లస్టర్ ఇంచార్జి ఏ వి రవి కుమారుడు మల్లనూరులో నూతనంగా ఆసుపత్రి ప్రారంభిస్తు న్నారు. ఈ సందర్భంగా పి యస్ మునిరత్నం కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ఏ వి రవి, సత్యేంద్ర శేఖర్, ప్రేమ్ కుమార్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి - కృష్ణా - పెన్నా నదుల...
# అనుసంధాన పథకం ఒక గేమ్ఛేంజర్ ప్రాజెక్టు

**సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**

**విజయవాడ ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధాన పథకం అన్నదాతల జీవన ప్రమాణాలు పెరిగి వారికి ఆర్థిక భరోసా కల్పించే గేమ్ ఛేంజర్ ప్రాజెక్టు అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఈరోజు ఉదయం విజయవాడ, గాంధీనగర్ లోని ఐలాపురం హెూటల్లో కిసాన్ సేవా ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ బాధ్యులు అక్కినేని భవానీ ప్రసాద్ అధ్యక్షతన గోదావరి- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ మరియు పశ్చిమ ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రాంతాలు తరచూ కరువు కాటకాలకు గురవుతున్నారని, ఈ గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అమలుతో రాష్ట్ర నీటి పారుదల ముఖచిత్రం మారబోతోందని, దీనివలన 7.5 లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు వస్తుందని, వెలుగొండ, నాగార్జునసాగర్ కుడికాలువ, కండలేరు, సోమశిల ప్రాజెక్టుల క్రింద ప్రస్తుతం వున్న 22.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ జరుగుతుందని, 80 లక్షల జనాభాకు త్రాగునీరు,



20టి.ఎం.సి.లు పారిశ్రామిక అవసరాలకు నీరు అందుతుందని వివరించారు. అట్లాగే ఈ ప్రాజెక్టు మొదటి దశలో గుంటూరు జిల్లా హరిశ్చంద్రాపురం దగ్గర 10 టి.ఎం.సి.లతో వైకుంఠపురం బ్యారేజి అక్కడినుండి పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ కుడికాలువ దగ్గర 80వ కి.మీ. నకిరేకల్ దగ్గర ఎత్తిపోతల ద్వారా అనుసంధానం చేయటం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లా మెట్ట ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, దీనిని రైతులందరు స్వాగతించాల్సిన అవసరం వుందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే 2014-2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, 2019-2024 లో గత వై.సి.పి. ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖతో జరిపిన ప్రత్యుత్తరాలను పరిగణనలోనికి తీసుకుని కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి.) ప్రధాన కార్యాలయాన్ని రైల్, రోడ్డు, విమాన కనెక్టివిటీ వుండి కృష్ణానది నడిబొడ్డున వున్న విజయవాడలోనే ఏర్పాటు చేయాలని సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే శ్రీశైలం ఎగువ భాగాన పైన వున్న తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు వ్యతిరేకంగా సి.డబ్ల్యు.సి., ఎపెక్స్ కౌన్సిల్ నుంచి ఏ విధమైన అనుమతులు తీసుకోకుండా 105 టి.ఎం.సి.లతో ప్రాజెక్టుల విస్తరణ, 150 టి.ఎం.సి.లతో కొత్త ప్రాజెక్టులు చేపడుతుందని, ఇవి పూర్తయితే శ్రీశైలం దిగువ భాగాన నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల క్రింద వున్న 15 లక్షల ఎకరాలు, ప్రకాశం బ్యారేజి క్రింద వున్న 13 లక్షల ఎకరాలు, ఎస్.ఆర్.బి.సి. క్రింద వున్న 2 లక్షల ఎకరాలు మొత్తం 30 లక్షల ఎకరాలకు చుక్కనీరు రాదని ఆందోళన వ్యక్తం చేస్తూ దీనిని అందరూ కలిసికట్టుగా నిరోధించాలని సమావేశంలో కోరారు.

## కానూరు అగ్రహారంలో 50వేల కోళ్లు మృత్యువాత

**కోళ్లకు వైరస్ సోకకుండా అధికార బృందం ముందు జాగ్రత్తలను చేపట్టిందని వెల్లడించిన మంత్రి**

**ఘటనపై స్పందించిన మంత్రి దుర్గేష్**

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు అగ్రహారంలో 50వేల కోళ్లు మృత్యువాత పడ్డాయన్న ఘటనపై రాష్ట్ర



పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఈ అంశంపై కలెక్టర్ పి. ప్రశాంతితో పాటు స్థానిక ఎంపీడీవో సి.హెచ్ వెంకట రమణ, ఎమ్మార్వో అచ్యుత కుమారిలతో చర్చించానని ప్రజలెవరూ భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. చనిపోయిన 10వేల కోళ్లను గొయ్యి తీసి పూడ్చి పెట్టే కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన కోళ్లకు వైరస్ సోకకుండా అవసరమైన ముందు జాగ్రత్తలను అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాని భరోసానిచ్చారు. గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. దయచేసి కొన్నాళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. కానూరు అగ్రహారం గ్రామానికి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రత్యేకించి ఫౌల్ట్రీ నిర్వాహకులు ఈ అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైరస్ సోకిన కోళ్లను తగిన జాగ్రత్తలతో పూడ్చిపెట్టాలని, వాటి తరలింపులో అత్యంత సురక్షిత మార్గాలను అనుసరించాలని ఆదేశించారు. చనిపోయిన కోళ్లను ప్రజలకు విక్రయించవద్దని హెచ్చరించారు.కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఫారాలు, ఫీడ్ స్టోరేజీ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమన్నారు. త్వరలోనే ముందస్తు టీకాను వేసి కోళ్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కందుల దుర్గేష్ ప్రజానీకానికి భరోసానిచ్చారు.

## పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి

**పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బలరాం**

**తూర్పు గోదావరి/ రాజానగరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** ఏలూరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాపట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని కలవడం జరిగింది.అలాగే వీరితో పాటు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.







# మున్సిపాలిటీలో తెదేపా జెండా ఎగురేస్తా

**మొదటి వార్డు నుంచే బలోపేతానికి శ్రీకారం**

**జగన్ పాలనలో కోట్లు ఖర్చు చేసిన అభివృద్ధి శూన్యం ...నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల ఫిబ్రవరి 10 సూర్య న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ స్థానాన్ని తప్పకుండా కైవసం చేసుకుంటాం అని ఎన్నికల సమయానికి పార్టీ ని బలోపేతం చేయడానికి మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు నుంచే శ్రీకారం చుట్టామని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు పెద్ద రంగాపురంలో తూగుట్ల మధు ,వెన్నపూస విష్ణు వర్ధన్ రెడ్డిలఆధ్వర్యంలో 30 కుటుంబా లు తెదేపాలో చేరే కార్యక్రమానికి బీటెక్ రవి హాజరు అయ్యారు. గ్రామంలోని వెన్నపూస విష్ణు వర్ధన్ రెడ్డి ఇంటి నందు బీటెక్ రవి ప్రతి ఒక్కరికీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో కోట్ల రూపాయల ఖర్చు చేసిన ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరగలేదని వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి జరిగిందని కానీ జగన్ పాలనలో ఏమాత్రం అభివృద్ధి చెందలేదు అన్నారు. కేవలం కట్టిన వాటినే పగలగొట్టడం మళ్లీ కట్టడం ఇలా కోట్ల రూపాయలు జేబులు నింపుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మున్సిపల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా రోడ్లు, భూగర్భ డ్రైనేజ్, నీటి కొరతలు ఉన్నాయని, తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ వద్ద మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా చేశామన్నారు. మేము చేసిన పనిని ముఖ్యమంత్రిగా ఉండి కూడా చేయలేక పోయాడు అని ఐదు సంవత్సరాలలో ఏమీ అభివృద్ధి చేయలేదని ప్రజలకు అర్థం అయింది అని అందుకే వైకాపాను నమ్మడం లేదు అని తెదేపా తోనే అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్నారు అని అందుకే పార్టీలో చేరుతున్నారన్నారు. అంతకుమునుపు గ్రామానికి విచ్చేసిన బీటెక్ రవికి టపాసులు పేల్చుతూ డప్పుల వాయిద్యాలతో స్వాగతం పలికారు.



**టీడీపీ లో 30 కుటుంబాలు చేరిక...** పెద్దరంగాపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు చెందిన వారిని బీటెక్ రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెన్నపూస విష్ణు వర్ధన్ రెడ్డి,వెన్నపూస ప్రతాప్ రెడ్డి,వెన్నపూస చిన్న ప్రతాప్ రెడ్డి,గజ్జల అంకాల్ రెడ్డి,వెన్నపూస శివరామిరెడ్డి, జిల్లా మల్లేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామ్మోహన్ రెడ్డి, వెన్నపూస రామకృష్ణారెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి,వెన్నపూస శివకామేశ్వర్ రెడ్డి, జిల్లా సాంబశివరెడ్డి ,వెలుతుర్ల రామాంజనేయులు, వెలుతుర్ల జగన్, వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి , వెన్నపూస చెన్నకేశవరెడ్డి, వెన్నపూస లక్ష్మిరెడ్డి, జిల్లా చెన్న కృష్ణారెడ్డి, వెన్నపూస గంగాధర్ రెడ్డి, వెన్నపూస ప్రదీప్ రెడ్డి, బొరెడ్డి చలమారెడ్డి, సింగం కమలాకర్ రెడ్డి , బొగ్గుల సంజీవరెడ్డి, సరితాలా అల్లిపీరా, చిలంకూర్ జాన్, వేణు, ఎస్ గౌస్, ఎస్ మధు, సోమశేఖర తదితర ముప్పై కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీటెక్ రవి జన్మదిన సందర్భంగా పార్టీ లోకి చేరడం ఆనందంగా ఉందని రానున్న ఎన్నికలలో పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తామన్నారు.అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి వద్ద బీటెక్ రవి కేక్ కట్ చేసి కార్యకర్తలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గ్రామం లోని అంకాలమ్మ తల్లి దేవస్థానం నందు బీటెక్ రవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు శాలువాకప్పి ఆశీర్వ దించారు. ఈ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గజ్జల అంకాల్ రెడ్డి, అంకిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కార్యక్రమంలో నాయకులు, అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, మబ్బు చింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి, ఉల్లి మెల్ల గ్రామానికి చెందిన బాబు రెడ్డి, శ్రీనివాస రెడ్డి,శంకర్ రెడ్డి, వీరభద్రారెడ్డి ,చిన్నా రంగా పురం సుబ్బారెడ్డి తదితరులు తెదేపా నాయకులు పాల్గొన్నారు.